# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం
26 జూలై 2026


## కట్ల సంతోష్ ఆధ్వర్యంలో ఘనంగా
# ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలు

### 3 వేల మందికి అన్నదానం

వైరా జూలై 25 (నినాదం):వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలు శనివారం వైరా పట్టణంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో వేలాది మంది కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్న రాందాస్ నాయక్‌కు కట్ల సంతోష్, చెరుకూరి కిరణ్ భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక రింగ్ రోడ్డు నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలు జైజైధ్వానాలు చేస్తూ, టపాసులు పేలుస్తూ, పూలవర్షం కురిపిస్తూ ఎమ్మెల్యేను ఊరేగింపుగా తీసుకెళ్లారు. జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై ఎమ్మెల్యేతో కేక్ కట్ చేయించి సంబరాలు జరిపారు.జన్మదిన వేడుకల్లో భాగంగా



మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాందాస్ నాయక్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, తెలంగాణ రాష్ట్ర మాజీ మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు , మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ తో కలిసి ప్రారంభించారు. సుమారు మూడు వేల మంది ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ



సందర్భంగా కట్ల సంతోష్ మాట్లాడుతూ, వైరా నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యం, సాగునీరు, సంక్షేమ పథకాల అమలుకు కోట్లాది రూపాయల నిధులను తీసుకువచ్చి అభివృద్ధి పనులను వేగవంతం చేశారని పేర్కొన్నారు. ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ, తనపై ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు చూపుతున్న ప్రేమాభిమానాలు జీవితాంతం మరువలేనివని అన్నారు. తనపై ఉంచిన నమ్మకానికి తగ్గట్టుగా వైరా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని తెలిపారు. ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల సహకారంతో మరింత బాధ్యతగా పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, చెరుకూరి కిరణ్, పమ్మి అశోక్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు చంద్ర శేఖర్ రెడ్డి, తాటిపూడి సర్పంచ్ జవ్వాజి అశ్విని, ఖానాపురం సర్పంచ్ బాలాజీ, కౌన్సిలర్లు మోరు శ్రీకాంత్, ధిరావత్ వెంకటేశ్వర్లు, గోరుంట్ల శ్రీదేవి, బత్తుల సుమతి, నాయకులు గుమ్మా రోశయ్య, రాయల రాము, జవ్వాజి నాగరాజు, మచ్చా బుజ్జి, కట్ల నాగరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు చలపతి, సురేందర్, పూర్ణయ్య, ప్రదీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్‌నినోతో ఎండిన ఆయకట్టు..
# సీతారామ కెనాల్‌పై రైతుల ఆశలు

### సీతారామ కెనాల్ ద్వారా నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలి: మర్రి మల్లారెడ్డి

అశ్వాపురం, జూలై 25 (నినాదం): ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల కారణంగా తుమ్మలచెరువు నిండకపోవడంతో పాటు మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులు ఆలస్యమవుతున్న నేపథ్యంలో తుమ్మలచెరువు ఆయకట్టు రైతులకు సీతారామ కెనాల్ ద్వారా తక్షణమే సాగునీరు అందించాలని నెల్లిపాక సొసైటీ మాజీ అధ్యక్షుడు మర్రి మల్లారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఇరిగేషన్ శాఖ డివిజనల్ ఇంజనీర్ (డీఈ) శ్రీనివాస్‌కు ఆయకట్టు రైతులతో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఖరీఫ్ సాగు ప్రారంభమైన ప్రస్తుత సమయంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సీతారామ కెనాల్ నుంచి కుందారం, చదలవాడ, ఊరవాయ కాలువల ద్వారా నీటిని విడుదల చేస్తే వేల ఎకరాల పంటలకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన వివరించారు. వినతిపత్రం అనంతరం ఇరిగేషన్ శాఖ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి సీతారామ కెనాల్ పరిధిలోని మూడు కాలువల వద్ద నీటి విడుదలకు అనుకూల పరిస్థితులను పరిశీలించారు. సాంకేతికంగా నీటి విడుదలకు అవకాశం ఉన్నందున అధికారులు ఆలస్యం చేయకుండా వెంటనే నిర్ణయం తీసుకుని ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని మర్రి మల్లారెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ శ్రీనివాస్, ఏఈ సక్రు, మొండికుంట గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ చలమల శివారెడ్డి, ఆయకట్టు రైతులు కొల్లు ఉప్పల్‌రెడ్డి, ఆకిటి రవీందర్‌రెడ్డి, ముద్దం సంజీవరెడ్డి, మర్రి శ్రీనివాస్‌రెడ్డి, కొల్లు రవీందర్‌రెడ్డి, మర్రి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా అదనపు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ధడా సునీల్ రావు పటేల్

మల్లారం, జూలై 25 (నినాదం): మల్హర్ మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ధడా సునీల్ రావు పటేల్ శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ పి. అశోక్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ప్రజా సంక్షేమం, గ్రామాభివృద్ధి కోసం జిల్లా యంత్రాంగం చేపడుతున్న కార్యక్రమాలకు అభినందనలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అధికారులు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ భేటీ ఆత్మీయ వాతావరణంలో జరిగినట్లు తెలిపారు.

## ప్రియుడి ఇంటి ఎదుట ధర్నాకు దిగిన ప్రియురాలు

### మహిళా సంఘాల సంఘీభావం

అశ్వాపురం, జూలై 25 (నినాదం): మండల కేంద్రంలోని కాల్వబజార్‌కు చెందిన నూకల నవీన్ తనను గత మూడు సంవత్సరాలుగా ప్రేమిస్తున్నాడని, వివాహం చేసుకుంటానని నమ్మించి ఇప్పుడు మరో యువతితో నిశ్చితార్థం చేసుకున్నాడని ఆరోపిస్తూ జగ్గారం గ్రామానికి చెందిన ఓ యువతి శనివారం నవీన్ ఇంటి ఎదుట టెంట్ వేసుకుని నిరసన చేపట్టింది.బాధిత యువతి తెలిపిన వివరాల ప్రకారం, నవీన్ తనను వివాహం చేసుకుంటానని పలుమార్లు హామీ ఇచ్చాడని, ఆ నమ్మకంతో తన భవిష్యత్తును అతనిపై ఆధారపెట్టానని తెలిపింది. అయితే ఇటీవల అతను మరో యువతితో నిశ్చితార్థం చేసుకోవడంతో తనకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేసింది. తాను ఇంటి వద్దకు వస్తున్న విషయం తెలుసుకున్న నవీన్ కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు స్థానికులు తెలిపారు. దీంతో బాధిత యువతి ఇంటి ఎదుటే కూర్చొని తనకు న్యాయం చేయాలని, ఇచ్చిన మాట ప్రకారం తనను వివాహం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన కొనసాగించింది.విషయం తెలుసుకున్న మహిళా సంఘాల నాయకురాళ్లు సంఘటన స్థలానికి చేరుకుని బాధిత యువతికి సంఘీభావం తెలిపారు.



ఆమెకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఇరుపక్షాలతో మాట్లాడి శాంతియుతంగా వ్యవహరించాలని సూచించినట్లు తెలిసింది. అలాగే ఇరువర్గాల వాదనలు, ఫిర్యాదుల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపినట్లు సమాచారం.ఈ ఘటన అశ్వాపురం మండల కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది. అయితే బాధిత యువతి చేసిన ఆరోపణలపై నూకల నవీన్ లేదా అతని కుటుంబ సభ్యుల స్పందన ఇప్పటివరకు వెలువడలేదు. ఈ అంశంపై పోలీసుల విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడికానున్నాయి.

## కుర్నవల్లిలో కూలిన ఇల్లు..
# తప్పిన ప్రాణాపాయం

### రోడ్డున పడ్డ వృద్ధులు.. ప్రభుత్వమే ఆదుకోవాలి అని కన్నీరు పెట్టుకున్న వృద్ధ దంపతులు





తల్లాడ,జూలై 25(నినాదం): మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామానికి చెందిన ఎక్కిరాల నాగయ్య అనే 80 సంవత్సరాల వృద్ధుడి ఇల్లు నేలకూలింది.ఈ ఘటన శనివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది.వివరాలలోకి వెళ్తే గ్రామానికి చెందిన ఎక్కిరాల నాగయ్య,రుక్కినమ్మ అనే వృద్ధ దంపతులు ఆర్థిక స్తోమత లేక శిథిలావస్థలోకి చేరిన ఇంట్లోనే గత కొన్నేళ్లుగా జీవనం కొనసాగిస్తున్నారు.శనివారం మధ్యాహ్న సమయంలో ఆరుబయట చెట్ల కింద నిద్రిస్తున్న సమయంలో ఒక్కసారిగా ఇల్లు కూలిన శబ్దం రావడంతో మేల్కొని చూడగా ఇంట్లోని వస్తువులు వంట పాత్రలు ధ్వంసం అయ్యాయని బాధితులు కన్నీటి పర్యాంతమయ్యారు. జీవిత చివరి మజిలీలో కనీసం నీడ నిలవలేక రోడ్డున పడ్డ తమను ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని వేడుకున్నారు.

## ప్రజారోగ్య రక్షణకు ఫార్మసీ చట్టాల అమలు కఠినంగా ఉండాలి

### కామారెడ్డి & నిజామాబాద్ ఫార్మసిస్టుల సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ బొమ్మెర



కామారెడ్డిప్రతినిధి, జూలై 25(నినాదం) ప్రతి మెడికల్ షాప్, ఆసుపత్రిలో రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ పర్యవేక్షణలోనే మందులు ఇవ్వాలని కామారెడ్డి & నిజామాబాద్ ఫార్మసిస్టుల సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ బొమ్మెర డిమాండ్ చేశారు. ఏపిలో ఫార్మసీ యాక్ట్ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నట్లుగా తెలంగాణలోనూ ప్రత్యేక తనిఖీలు చేయాలని కోరారు. పీ సీ ఐ సర్టిఫికెట్ల దుర్వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు



## సుబిషి సేవాస్ఫూర్తి.. శ్రీరాముడి సేవలో మరో అడుగు

### రెండు లక్షల విరాళం అందజేసిన వేణుగోపాల్ రెడ్డి

భిక్కనూరు, జూలై 25 (నినాదం) భిక్కనూరు మండలం రామేశ్వర్‌పల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న శ్రీరామ మందిరానికి సుబిషి ఇన్‌ఫ్రా, సుబిషి డెవలపర్స్ వ్యవస్థాపక అధినేత తిమ్మయ్య గారి వేణుగోపాల్ రెడ్డి రూ.2 లక్షల విరాళాన్ని అందజేశారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా అందించిన ఈ సహకారాన్ని గ్రామస్థులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి దాత వేణుగోపాల్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. సమాజంలో ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలకు దాతలు ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమని ఆయన అన్నారు.

## జాతీయ ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ కార్యక్రమము

ములకలపల్లి, జూలై 25 (నినాదం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం లోని మూకమామిడి గ్రామం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ లో భాగంగా ప్రకృతి వ్యవసాయం పై ముకమామిడి పంచాయతీ ఆఫీస్ నందు రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాట్టు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అశ్వారావుపేట డివిజన్ వ్యవసాయ సంచాలకులు రవి కుమార్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో ముందుకు వచ్చిన రైతులు మూడు సంవత్సరాలు పాటు ఒకో రైతు ఎకరం విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి నాణ్యతతో కూడిన పంట ఉత్పత్తులను సాధించాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి ,అరుణ్ బాబు మాట్లాడుతూ మట్టి సమూనాలు ఎలా సేకరించలో వివరించారు. అందరు మట్టి పరీక్షలు చేయించుకోవాలి అని సూచించారు. కె వి కె కోఆర్డినేటర్ భరత్ మాట్లాడుతూ ఏలి నేను ప్రభావం వల్ల వర్షాలు





తక్కువ గా పడతాయి అని దీనికి అనుగుణంగా తక్కువ పంట కాలం మరియు తక్కువ నీటిని వాడుకునే పంటలైన కంది, పెసర, మినుములు సాగు చేయాలి అని సూచించారు. ఏఈవో రాహుల్ మాట్లాడుతూ ప్రతీ రైతు రైతుభీమా రెన్యువల్ కోసం పట్టా భూమి, రైతు అద్దార్ కార్డు మరియు నామినీ ఆధార్ కార్డు కాపీ ని నామినేషన్ ఫార్మ్ తో ఇవ్వాలని కోరారు. సర్పంచ్ కోర్స ఆదిలలక్షి మాట్లాడుతూ రైతులు అందరు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపించాలి ప్రభుత్వ పథకాలు అందరు సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు .ఈ శిక్షణ కార్యక్రమునకు మూకమామిడి సర్పంచ్ కోర్స ఆదిలలక్షి ,అశ్వారావుపేట డివిజన్ వ్యవసాయ సంచాలకులు రవి కుమార్ ,మండల వ్యవసాయ అధికారి అరుణ్ బాబు , కె వి కె కోఆర్డినేటర్ భరత్ , ఏఈవోలు రాహుల్, రమేష మరియు రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం తర్వాత అధికారులు పత్తి, మొక్కజొన్న మరియు ఆయిలపామ్ పంటలను పరిశీలించారు. పంటలలో వచ్చు పురుగు తెగులకు సంబందించిన సస్య రక్షణ చర్యలను రైతులకి వివరించారు.

## సిరిపురం మేజర్‌కు వెంటనే సాగునీరు విడుదల చేయాలని రైతుల డిమాండ్

### అన్నారుగూడెం క్లస్టర్‌కు ఏఈఓను నియమించాలని
### వ్యవసాయ అధికారికి వినతిపత్రం సమర్పించిన రైతులు



తల్లాడ, జూలై 25(నినాదం): తల్లాడ మండలం, అన్నారుగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ పర్యవేక్షణ లో వ్యవసాయ శాఖ అధికారులు సమావేశం నిర్వహించడం జరిగింది.ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించే సదస్సు వ్యవసాయ అధికారి తాజుద్దిన్ అధ్యక్షతననిర్వహించబడింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు అందరూ వరి కి బదులు గా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని కోరారు.ఈ సదస్సులో భారతీయ జనతా పార్టీ నాయకుడు ఆపతి వెంకట రామారావు పాల్గొని రైతులసమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని అనేక ప్రాంతాలకు సాగునీరుఅందుతున్నప్పటికీ, సిరిపురం మేజర్ కాలువకు ఇప్పటికీ నీరు విడుదల కాకపోవడం వల్ల వేలాది ఎకరాల్లో సాగు చేస్తున్న పంటలకు నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికే రైతులు పంటలు సాగు చేసి నీటి కోసంఆందోళనచెందుతున్నారని, తక్షణమే సిరిపురం మేజర్ కాలువకు సాగునీరు విడుదల చేసి రైతుల పంటలను రక్షించాలని అధికారులను కోరారు.అలాగే తల్లాడ మండలంలోని అన్నారుగూడెం క్లస్టర్ అత్యంత పెద్ద వ్యవసాయ క్లస్టర్ అయినప్పటికీ, వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ లేకపోవడం వల్ల రైతులకు ప్రభుత్వ పథకాలు, పంటల నిర్వహణ, సాంకేతిక సూచనలు సకాలంలో అందడం లేదని పేర్కొన్నారు. అందువల్ల రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అన్నారుగూడెం క్లస్టర్‌కు వెంటనే శాశ్వత వ్యవసాయ విస్తరణ అధికారిని నియమించాలని అధికారులకు వినతిపత్రం సమర్పించారు.రైతుల సమస్యలను అత్యవసరంగా పరిష్కరించి, సాగునీరు అందించడంతో పాటు ఏఈఓ నియామకంపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండీ తాజుద్దిన్, ఎంపీడీవో అంభటి. శ్రీధర్ రాజు,గ్రామ పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వర్లు,నీటిపారుదల శాఖ అధికారులు పంచాయితీ సభ్యులు పొన్నం కృష్ణారావు, తుమ్మలపల్లి రమేష్, లత గణేశుల ఆనందరావు, రైతులు బొమ్మగాని రామనాథం, పులి వెంకట నరసయ్య,ఆపతి రామారావు, గోవిందు సురేష్ కోసూరు వెంకటేశ్వర్లు,తాళ్ల జోసెఫ్, గోవిందు నరసయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## వైరా బాలికోన్నత పాఠశాలకు
# ఫ్యాన్లు వితరణ

వైరా, జూలై 25 (నినాదం):వైరా బాలికోన్నత పాఠశాల కు శనివారం ఖమ్మం జిల్లా ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు దొడ్డా వర ప్రసాద్, మాజీ జెడ్పిటిసి సభ్యులు దొండపాటి రమేష్ చేతుల మీద పాఠశాలకు ఫ్యాన్లు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల మౌలిక సదుపాయాల కోసం భవిష్యత్తులో తమ వంతు కృషి కొనసాగిస్తామని తెలిపారు. పాఠశాలకు ఫ్యాన్లు వితరణ చేసిన తమ్మిశెట్టి రాజేష్ బాబు ను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.





## సాగునీటి కోసం రైతుల నిరీక్షణ.. సీతారామ జలాలే ఆశాకిరణం

### రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యంగా ఉండాలి: మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి

అశ్వాపురం, జూలై 25 (నినాదం): ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన మేర వర్షాలు కురవక వ్యవసాయం సంక్షోభంలోకి జారుతుండగా, మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి సీతారామ ప్రాజెక్టు జలాలను తుమ్మలచెరువుకు మళ్లించాలని మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఖరీఫ్ సీజన్‌లో రైతాంగాన్ని ఆదుకునేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.శనివారం మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు జాలే రామకృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ నాయకుడు రమణతో కలిసి సీతారామ ప్రాజెక్టు కెనాల్, మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులు, తుమ్మలచెరువు పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కొల్లు మల్లారెడ్డి మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. మరోవైపు మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులు నత్తనడకన సాగుతుండటంతో ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందే పరిస్థితి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తుమ్మలచెరువు ఈ ప్రాంత వ్యవసాయానికి జీవనాధారమని, చెరువులో నీరు లేకపోవడంతో వేలాది ఎకరాల్లో సాగు అనిశ్చితిలో పడిందన్నారు. సీతారామ ప్రాజెక్టు నుంచి తుమ్మలచెరువుకు నీటిని విడుదల చేస్తే రైతులకు తక్షణ ఉపశమనం లభించడమే కాకుండా భూగర్భ జలాలు పెరిగి పరిసర గ్రామాల్లో తాగు, సాగునీటి సమస్యలు కూడా గణనీయంగా తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఖరీఫ్ సాగు ఇప్పటికే ప్రారంభమైనందున అధికారులు, ప్రజాప్రతినిధులు అత్యవసరంగా స్పందించి మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను వేగవంతం చేయాలని కోరారు. పనులు పూర్తయ్యే వరకు ప్రత్యామ్నాయంగా సీతారామ ప్రాజెక్టు జలాలను తుమ్మలచెరువు కాలువలకు మళ్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు."రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుంది. సాగునీరు అందితేనే పంటలు పచ్చగా కళకళలాడతాయి. మారేళ్లపాడు పనులు పూర్తి చేసి సీతారామ జలాలను తుమ్మలచెరువుకు విడుదల చేసి వేలాది మంది రైతు కుటుంబాలకు భరోసా కల్పించాలి అని కొల్లు మల్లారెడ్డి అన్నారు.ఈ పరిశీలన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు జాలే రామకృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ నాయకుడు రమణతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.







## హైకోర్టు న్యాయమూర్తులకు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డిప్రతినిధి, జూలై25 (నినాదం)కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో రెండు రోజుల పర్యటనకు విచ్చేసిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులకు శనివారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జిల్లా కేంద్రంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ లక్ష్మీ నారాయణ, జస్టిస్ ప్రవీణ్ కుమార్, జస్టిస్ మాధవీ లతలకు జిల్లా కలెక్టర్ పూల మొక్కలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

హైకోర్టు న్యాయమూర్తులు శనివారం, ఆదివారం రెండు రోజులపాటు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 26 జులై 2026


## ఎల్‌నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ
# పంటల సాగుకు రైతులు సిద్ధం కావాలి

**రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

**తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవడం రైతులకు ప్రయోజనకరం**

**కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి**





**గోపాల్ పేట, జూలై 25 (నినాదం) :** ఎల్‌నినో ప్రభావం, తక్కువ వంషపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి సూచించారు. శనివారం వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం జయన్న తిరుమలాపూర్ గ్రామంలో ఎల్‌నినో ప్రభావం, పంట మార్పిడి పై నిర్వహించిన రైతు గ్రామసభలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ వాతావరణ మార్పుల ప్రభావం కారణంగా సంప్రదాయ సాగు విధానాల్లో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. రైతులు కేవలం దిగుబడినే కాకుండా పెట్టుబడి, నీటి లభ్యత, మార్కెట్ అవకాశాలను కూడా దృష్టిలో ఉంచుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి ప్రభుత్వం తీసుకుంటున్న అవగాహన కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఒకే పంటపై ఆధారపడకుండా పంట మార్పిడి ద్వారా నష్టాలను తగ్గించుకోవడంతో పాటు స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు ప్రతి గ్రామంలో రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని, ఏ సందేహం వచ్చినా అధికారులను సంప్రదించాలని సూచించారు. భూసార పరీక్షలు చేయించుకుని వాటి ఆధారంగా ఎరువులు వినియోగిస్తే సాగు వ్యయం తగ్గి దిగుబడి పెరుగుతుందని వివరించారు. వర్షపు నీటిని ప్రతి గ్రామంలో సంరక్షించుకోవడం భవిష్యత్ తరాలకు కూడా ఉపయోగపడుతుందని, రైతులు ఫార్మ్ పాండ్లు, ఇంకుడు గుంటలు, సూక్ష్మ నీటిపారుదల పద్ధతులను విస్తృతంగా వినియోగించాలని పిలుపునిచ్చారు. ప్రకృతి పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తే ఎలాంటి ప్రతికూల పరిస్థితులనైనా విజయవంతంగా ఎదుర్కోవచ్చని ఆయన అన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్నందున రైతులు వరి కాకుండా కందులు, పప్పుధాన్యాలు, కూరగాయలు, ఇతర ఉద్యాన పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. వ్యవసాయం, ఉద్యాన శాఖ అధికారుల సలహాలు తీసుకొని శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయాలని, అధికారులు ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. నీటి వృథాను నివారించి ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగించాలని, విద్యుత్ వినియోగంలో కూడా పొదుపు పాటించాలని సూచించారు. పంట పండించడంలో రైతులు ఎరువుల వినియోగాన్ని కూడా తగ్గించాలని, అధికంగా ఎరువుల వినియోగం వల్ల భవిష్యత్తులో భూముల సారం పై ప్రభావం పడే అవకాశం ఉందని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం బాధ్యతగా తీసుకోవాలని మొక్కలు నాటడం వల్ల పర్యావరణం సమతుల్యత పెరిగి వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ రాష్ట్ర ఎల్‌నినో కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఎంపిక కావడం జిల్లాకు ఎంతో గొప్ప విషయమని అన్నారు. జిల్లాలో ఈ సారి సుమారు 34 శాతం మేర కరవు పరిస్థితులు ఉన్నాయని, సంబంధిత మండలంలో అది 40 శాతం వరకు నమోదైందని తెలిపారు. ఈ ఏడాది వర్షపాతం ఆశించిన స్థాయిలో లేకపోవడంతో వర్షాధార సాగు చేసే రైతులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జయన్న తిరుమలాపూర్ గ్రామంలో సుమారు 3 వేల ఎకరాల్లో సాగు జరుగుతుండగా అందులో 700 ఎకరాలు పూర్తిగా వర్షాధారంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో వరి వంటి అధిక నీటి అవసరమున్న పంటల కంటే తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవడం రైతులకు ప్రయోజనకరమని సూచించారు. రాబోయే పరిస్థితులను ముందుగానే అంచనా వేసుకుని పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని, సందేహాలుంటే వ్యవసాయ అధికారులను సంప్రదించి వారి సూచనల మేరకు సాగు చేపట్టాలని రైతులకు పిలుపునిచ్చారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు, మండల ప్రత్యేక అధికారి, డివైస్ ఓ సుధీర్ రెడ్డి, మండల స్థాయి అధికారులు, స్థానిక గ్రామ సర్పంచ్ గోపాల్, నాయకులు యాదయ్య, ఇతర అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారుం

## ఘనంగా ఆషాఢ మాస
# గోరింటాకు సంబరాలు




**తొర్రూర్, జూలై 25(నినాదం):** భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస గోరింటాకు సంబరాలను లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వినాయక ఫ్రెండ్స్ డ ఫ్యామిలీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు సంప్రదాయ చీరలు ధరించి, గోరింటాకు అలంకరణలతో ఉత్సాహంగా పాల్గొని ఆషాఢ మాస విశిష్టతను ప్రతిబింబించారు. మహిళలందరూ పరస్పరం గోరింటాకు పెట్టుకుని ఆనందోత్సాహాల మధ్య వేడుకలను జరుపుకున్నారు. చిన్నారులు కూడా పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదా యాలను పరిరక్షించడం, మహిళల్లో ఐక్యతను పెంపొందించడం మరియు కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసి, గోరింటాకు ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం అందరూ కలిసి సాంస్కృతిక వాతావరణంలో వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వినాయక ఫ్రెండ్స్ వైస్ ప్రెసిడెంట్ లయన్ బుదారపు పద్మ, జాయింట్ సెక్రటరీ లయన్ కందకట్ల సులోచన, ఆడీషనల్ ట్రెజరర్ లయన్ పద్మం అనురాధ, లయన్ వనం భవాని, లయన్ సంధ్య రాణి, లయన్ పారిపల్లి స్వాతి, లయన్ రాజేశ్వరి, లయన్ శైలజ, లయన్ వీణ, లయన్ యమున, మహిళలు, కుటుంబ సభ్యులు మరియు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అంతర్జాతీయ వేదిక పై హైదరాబాద్‌కు
# గర్వకారణంగా నిలిచిన ఫెర్టీ9

**డా. మౌనిక, శృతి మంత్రీ**



**ఎల్బీనగర్, జూలై 25,(నినాదం):** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 11 ఫెర్టిలిటీ కేంద్రాల ద్వారా సేవలు అందిస్తోందని ప్రముఖ వైద్యనిపుణులు డా. మౌనిక, డా. శృతి మంత్రీ వెల్లడించారు. ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సరూర్ నగర్ లో ప్రముఖ ఫెర్టిలిటీ 9 ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫెర్టీ9కు ఈ ఏడాది అంతర్జాతీయ స్థాయిలో విశిష్ట గుర్తింపు లభించిందన్నారు. ఇందులో భాగంగా ఫెర్టీ9 క్లినికల్ బృందం ప్రపంచ ప్రఖ్యాత సదస్సుల్లో తమ పరిశోధనా పత్రాలను సమర్పించి సంస్థ ప్రతిష్ఠను మరింత పెంచిందన్నారు. "సంతాన సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి నిపుణులను సంప్రదించడం ఎంతో ముఖ్యం. మారుతున్న జీవనశైలి, ఉద్యోగ ఒత్తిడి, ఆలస్య వివాహాలు వంటి కారణాల వల్ల ఫెర్టిలిటీ సమస్యలు పెరుగుతున్నప్పటికీ, ఆధునిక వైద్య సాంకేతికత, సరైన సమయంలో చికిత్స ప్రారంభించడం ద్వారా విజయవంతమైన గర్భధారణ అవకాశాలను గణనీయంగా పెంచవచ్చు. ఫెర్టీ9 ఎల్‌బీ నగర్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఫెర్టిలిటీ చికిత్సలు, అత్యాధునిక సాంకేతికత, అనుభవజ్ఞులైన వైద్య బృందంతో ప్రతి దంపతికి వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా ఉత్తమ వైద్య సేవలను అందించేందుకు మేము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫెర్టీ9 తన అన్ని 11 కేంద్రాల్లో నీడిల్-ఫ్రీ ఐవీఎఫ్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. దీని ద్వారా ఐవీఎఫ్ విజయశాతాన్ని పెంచడం, ఇంప్లాంటేషన్ వైఫల్యాలను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాద్‌లోని ఎల్‌బీ నగర్ ఫెర్టిలిటీ సెంటర్ అత్యాధునిక వైద్య సాంకేతికత, అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు, ప్రపంచ స్థాయి ఫెర్టిలిటీ చికిత్సలతో వేలాది మంది దంపతులకు తల్లిదండ్రులయ్యే ఆనందాన్ని అందిస్తోందన్నారు. పరిశోధన, నాణ్యమైన వైద్య సేవలు, రోగి-కేంద్రిత సంరక్షణతో ఫెర్టిలిటీ రంగంలో విశ్వసనీయ సంస్థగా ఫెర్టీ 9 కొనసాగుతోందన్నారు.

## విద్యార్థుల నమోదులో రాష్ట్రంలో నంబర్-1గా మంచిర్యాల

**ప్రభుత్వ పాఠశాలలపై పెరిగిన నమ్మకం.. కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, జూలై 25 (నినాదం):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపులో మంచిర్యాల జిల్లా రాష్ట్రంలోనే తొలి స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 10 శాతం అదనపు విద్యార్థుల నమోదు లక్ష్యంలో జిల్లా 95.72 శాతం సాధించి అగ్రస్థానంలో నిలవడం విశేషమన్నారు. గత విద్యా సంవత్సరంలో జిల్లాలో 43,072 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉండగా, ఈ విద్యా సంవత్సరానికి 47,379 మంది నమోదు లక్ష్యంగా నిర్ణయించారు. ప్రస్తుతం జిల్లాలో 45,350 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరగా, గత ఏడాదితో పోలిస్తే 2,278 మంది అదనంగా నమోదయ్యారని వెల్లడించారు. జిల్లాలో ప్రభుత్వ విద్యపై ప్రజల్లో విశ్వాసం పెరగడంతో వేలాది మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు మారుతున్నారని కలెక్టర్ తెలిపారు. డిజిటల్ విద్యకు ప్రాధాన్యం ఇస్తూ స్మార్ట్ టీవీలు, ఐసీటీ కంప్యూటర్ ల్యాబ్‌లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లతో బోధన నిర్వహిస్తున్నామని, ఈ విద్యా సంవత్సరంలో 82 పాఠశాలల్లో కంప్యూటర్ బోధకులను నియమించినట్లు చెప్పారు. అలాగే పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు అకాడమిక్ పర్యవేక్షణ బృందాల ద్వారా విద్యా ప్రమాణాలను నిరంతరం పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి. చంద్రయ్య తెలిపిన వివరాల ప్రకారం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి విద్యార్థులను తదుపరి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు. మండల విద్యాధికారులతో నిరంతర సమీక్షలు, ప్రైవేట్ నుంచి ప్రభుత్వ పాఠశాలలకు మారే విద్యార్థుల బదిలీలను వేగంగా ఆమోదించడం, ప్రత్యేక పర్యవేక్షణ బృందాల పనితీరుతో జిల్లాలో విద్యార్థుల నమోదు గణనీయంగా పెరిగిందని తెలిపారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న నాణ్యమైన విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా రాహుల్ గాంధీ విజయం




**నల్గొండ డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత**

**నల్లగొండ ప్రతినిధి జులై 25 (నినాదం ):** ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా రాహుల్ గాంధీ పోరాట ఫలితమేనని డిసిసి అధ్యక్షులు పున్న కైలాస్ నేత అన్నారు. శనివారం దేశ వ్యాప్తంగా నీట్ పేపర్ లీక్ పై ఉద్యమిస్తున్న విద్యార్థి యువతకు మద్దతుగా నల్గొండ క్లాక్ టవర్ వద్ద సంఘీభావంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూరాహుల్ గాంధీ సాహసోపేతమైన పోరాటానికి కేంద్రం తలవంచి కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని అన్నారు. విద్యార్థి యువతకు తోడుగా రాహుల్ గాంధీ మద్దతు తెలపడంతో మోడీ సర్కార్ తలవంచిందని పేర్కొన్నారు. విద్యార్థి యువత నిజమైన దేశభక్తులని వారి పోరాటం భవిష్యత్ తరాలకు ఆదర్శమని అన్నారు. 2029 లో ప్రజాయుధానికి మోడీ సర్కార్ గద్దె దిగక తప్పదని రాహుల్ గాంధీ ప్రధాని అవ్వడం ఖాయమని అన్నారు. 25 లక్షల మంది విద్యార్థుల జీవితాలకు చీకటిలోకి నెట్టిన మోడీ పార్లమెంటులో దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను గాయపరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీఎల్ జిల్లా అధ్యక్షుడు జిల్లాపల్లి పరమేష్ , ఎస్ఎస్ఎల్ జిల్లా అధ్యక్షుడు బోడ సామి, మండల అధ్యక్షులు మేకల సాగర్ రెడ్డి, జడల చిన్న మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ముంతాజ్ అలీ, ప్రధాన కార్యదర్శి ఏళ్ల రవీందర్ రెడ్డి, మేకల రాజేందర్రెడ్డి, వేముల గోపీనాథ్, జమ్మూ అశోక్ , పెరుమండ్ల నరేష్, ఇందనూరి శ్రీను, జోలం మహేష్, హరీష్, మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ సుధ బాలకృష్ణ, వైస్ చైర్మన్ భార్గవ్ దొండ రమేష్ యాదవ్ , చింతమల వెంకటయ్య, రఘు మా రెడ్డి, పాల్గొన్నారు.

## నాగారం రమా సత్యనారాయణ ఆలయంలో తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు





**కీసర, జూలై 25, (నినాదం) :** ఘట్కేసర్ సర్కిల్, నాగారం డివిజన్ పరిధిలో రమా సత్యనారాయణ ఆలయంలో తొలి ఏకాదశి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. దీనిలో భాగంగా హనుమాన్ చాలీసా, శ్రీ రామ పారాయణం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా పూజలు చేపట్టారు.

## శ్రీనివాస నగర్ కాలనీలో అభివృద్ధి పనులను పరిశీలించిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జులై 25 (నినాదం) :** సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్, నిజాంపేట్ సర్కిల్, ప్రగతి నగర్ డివిజన్--276 పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీలో ప్రజా ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి ప్రజలు తెలిపిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు అంది ంచడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బొమ్మ వెంకటేశ్వర రెడ్డి (తాతి రెడ్డి), వారాగాని వాసు, కొలన్ జీవన్ రెడ్డి, మురళి, డీసీసీ ప్రధానకార్యదర్శి రావూరి మౌళేశ్వర్ రావు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ఎల్-నినో సందర్భంగా వ్యవసాయంలో జాగ్రత్తలపై
# తిమ్మాపూర్‌లో రైతుల అవగాహన సదస్సు



**దుబ్బాక, జూలై 25(నినాదం):** ఎల్-నినో ప్రభావం నేపథ్యంలో రైతులు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, పంటల వైవిధ్యీకరణ, నీటి సంరక్షణ, తక్కువ నీటి అవసరమయ్యే పంటల సాగు వంటి అంశాలపై దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ ఓ. మురళి హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. వ్యవసాయ శాఖ ఏఈఓ రేణుక, టెక్నికల్ అసిస్టెంట్ తిరుపతిరెడ్డి, హార్టికల్చర్ అధికారి నర్సింలు, ఆరోగ్య శాఖ సూపర్వైజర్ కొండయ్య, గ్రామ కార్యదర్శి రంజిత్ కుమార్, ఉప సర్పంచ్ విజయ్, ఏఎన్ఎమ్ పుష్పలత, ఆశా వర్కర్ విజయ తదితరులు పాల్గొన్నారు. సదస్సులో అధికారులు మాట్లాడుతూ ఎల్-నినో ప్రభావంతో వర్షపాతం తగ్గడం, ఉష్ణోగ్రతలు పెరగడం, మధ్య మధ్యలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశాలు ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని సూచించారు. ఒకే పంటపై ఆధారపడకుండా పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యం ఇవ్వాలని, తక్కువ నీటి అవసరమయ్యే పంటలను ఎంపిక చేసుకోవాలని, కూరగాయల సాగును ప్రోత్సహించాలని వివరించారు. ఆయిల్ పామ్ సాగుకు అనుకూల ప్రాంతాల్లో ఈ పంటను సాగు చేయడం వల్ల వాతావరణ మార్పులు, కొన్ని తెగుళ్లు, వ్యాధులను తట్టుకునే సామర్థ్యంతో పాటు మూడో సంవత్సరం నుంచి సుమారు 25 సంవత్సరాల వరకు స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎల్-నినో ప్రభావం మొలక, పెరుగుదల, పుష్పించే దశ, కాయ ఏర్పడే దశ, గింజ నిండే దశల్లో ఎక్కువగా కనిపిస్తుందని వివరించారు. నేలలో తేమ తగ్గిపోవడం, మొక్కల పెరుగుదల మందగించడం, ఆకులు వాడిపోవడం, పూలు రాలిపోవడం, కాయలు సరిగా ఏర్పడకపోవడం, గింజల నాణ్యత తగ్గడం, దిగుబడి తగ్గే అవకాశాలు ఉంటాయని రైతులకు అవగాహన కల్పించారు. వరి సాగు చేసే రైతులు బీపీటీ-5204, తెలంగాణ సోనా, ఆర్ఎన్ఆర్-15048, కేఎన్ఎం-1638, హెచ్ఎంటీ జై శ్రీరాం, ఎంటీయూ-962, డబ్ల్యూజీఎల్-44, ఆర్ఎన్ఆర్-7715 వంటి సిఫారసు చేసిన రకాలను సాగు చేయాలని సూచించారు. నీటి సంరక్షణ కోసం వ్యవసాయ కుంటలు, ఫార్మ్ పాండ్లు ఏర్పాటు చేయడం, వరుసల మధ్య కందకాలు తవ్వి వర్షపు నీటిని భూమిలో నిల్వ చేయడం, మల్చింగ్ ద్వారా నేల తేమను కాపాడడం, డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ నీటిపారుదల పద్ధతులను అనుసరించడం, ఉదయం లేదా సాయంత్రం మాత్రమే నీటిపారుదల చేయడం వల్ల నీటి వినియోగాన్ని తగ్గించవచ్చని తెలిపారు. తక్కువ నీటితో సాగు చేయగల కందులు, పెసలు, మినుములు, నువ్వులు, వేరుశనగ, రాగులు, కొర్రలు వంటి పంటలు ఎల్-నినో పరిస్థితుల్లో అనుకూలంగా ఉంటాయని వివరించారు. రైతులు ధృవీకరించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే ఉపయోగించాలని, వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకొని దానికి అనుగుణంగా సాగు నిర్వహించాలని, వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకుని పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. వర్షాల ఆలస్యం లేదా మధ్యలో పొడి విరామాలు వచ్చే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని ముందుగానే సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అధికారులు రైతులకు "సమయానికి సన్నాహం -- మంచి ఫలితం. జాగ్రత్తగా సాగు చేయండి... మంచి దిగుబడులు సాధించండి." అనే సందేశాన్ని అందించారు.

# కాంగ్రెస్ లక్ష్యం: ప్రతి ఓటరును కాపాడాలి

**కార్యకర్తలే పార్టీకి వెన్నెముక**

**బూత్‌లో పార్టీ బలపడితేనే నియోజకవర్గంలో విజయానికి బలమైన పునాది**

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**ఆమనగల్లు, జూలై 25(నినాదం):** ప్రతి బూత్‌లో అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు కాపాడమే కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం లక్ష్యం.. సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం కల్వకుర్తి తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 6 మండలాల బూత్ లెవల్ ఏజెంట్లు, బూత్ కమిటీ సభ్యులు, టీపీసీసీ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్, పీబీసీ సభ్యుడు ఠాకూర్ బాలాజీ సింగ్ లతో కలిసి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో పార్టీ బలోపేతం, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ, బూత్ నిర్వహణ, కార్యకర్తల బాధ్యతలు, ప్రజలతో సమన్వయం వంటి అంశాలపై ఎమ్మెల్యే సుదీర్ఘంగా చర్చించి కీలక దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ రానున్న వారం రోజులు దృష్టిలో ఉంచుకుని బూత్ స్థాయిలో బిఎల్ఎ లు కాంగ్రెస్ నాయకులతో ప్రజలతో కలిసి అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు డిస్ట లైజ్డ్ చేసి ప్రభుత్వం ఇచ్చిన గడువు కాకుండా 30 తారీకు లోపు పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ నాయకులు బిఎల్ఎ గ్రామాల్లో బూతులాల్లో బాగా పని చేసి 85 శాతం పూర్తి చేశారాని బాగా పని చేసిన వారిని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అభినందించారు. ప్రజలకు పని చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. ప్రతి బూత్‌లో పార్టీ బలపడితేనే నియోజకవర్గంలో విజయానికి బలమైన పునాది పడుతుందని అన్నారు. బీఎల్ఏలు, బూత్ సభ్యులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ప్రతి ఇంటికి చేరుకోవాలని, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పేర్ల చేర్పులు, మార్పులు, తొలగింపుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామాలు, తండాలు, వార్డుల్లో పార్టీ కార్యకలాపాలను మరింత చురుకుగా నిర్వహించాలని సూచించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని, ప్రతి కార్యకర్త పార్టీకి బలమైన ప్రతినిధిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, నాయకులు, బీఎల్ఏలు, బూత్ సభ్యులు సమష్టిగా పనిచేస్తే కల్వకుర్తి నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. సమావేశంలో కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, ఆయా మండలాల అధ్యక్షులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బాల్ రెడ్డి, భట్టు కిషన్ రెడ్డి, పోతుగంటి శంకర్, కాసు శ్రీనివాస్ రెడ్డి, హరి కిషన్ నాయక్, మున్సిపల్ అధ్యక్షులు అవ్వారి శివలింగం, పుస్తకాల రాహుల్‌లి మరియు పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, బీఎల్ఏలు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆదివారం, తెలంగాణ
26 జులై 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## స్టూడెంట్స్ పవర్ - నేషన్ పవర్

### ధర్మేంద్ర రాజీనామా విద్యార్థి లోకానికి దక్కిన ప్రజాస్వామ్య విజయం

### మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, ఏబీవీపీ పూర్వ నాయకులు బండి వేణుగోపాల్ ప్రకటన



**నారాయణపేట ప్రతినిధి, జులై 25, (నినాదం):** ంస్టూడెంట్స్ పవర్ –నేషన్ పవర్ అనే సూక్తి మరోసారి అక్షరాలా నిజరూపం దాల్చిందని, విద్యార్థుల ఐక్యత, పోరాట పటిమ ముందు ఎంతటి శక్తులైనా తలవంచాల్సిందేనని మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, ఏబీవీపీ పూర్వ విద్యార్థి నాయకులు బండి వేణుగోపాల్ పేర్కొన్నారు. విద్యార్థుల హక్కులను కాలరాస్తూ, అక్రమాలకు పాల్పడిన ధర్మేంద్ర తన పదవికి రాజీనామా చేయడం విద్యార్థి లోకం సాధించిన చారిత్రాత్మక విజయమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇది కేవలం ఒక్క వ్యక్తి రాజీనామా కాదు. విద్యార్థి శక్తికి, ప్రజా స్వామ్య సూత్రాలకు దక్కిన గొప్ప విజయం అని అన్నారు. గత వారం రోజులుగా విద్యార్థులు, యువత చేపట్టిన శాంతియుత నిరసనలు, సోషల్ మీడియా ఉద్యమం ప్రజల నుంచి లభించిన విశేష మద్దతు వల్లే ఈ మార్పు సాధ్యమైందని పేర్కొన్నారు.

**విద్యా వ్యవస్థ ప్రక్షాళనకు శ్రీకారం**

విద్యా వ్యవస్థను కాపాడు కోవడానికి, అవినీతి అక్రమాలకు తావులేని వాతావరణాన్ని సృష్టించడానికి విద్యార్థులు ఇదే స్ఫూర్తిని ముమ్ముందు కూడా కొనసాగించాలని వేణుగోపాల్ పిలుపునిచ్చారు. విద్యార్థుల నిరసనలను, ప్రజా స్వరాల్ని ఆలకించి నిర్ణయం తీసుకున్న ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తూ, విద్యార్థుల భవిష్యత్తుకు పూర్తి భరోసా ఇచ్చే దిశగా సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను త్వరగా చట్టపరంగా పరిష్కరించాలి.

### డిసిపి యోగేష్ గౌతమ్. మోకిల పోలీసు స్టేషను ఆకస్మిక తనిఖీ



**చేవెళ్ళ జులై 25(నినాదం):** ప్రజల నుండి అందే ఫిర్యాదులను ఎలాంటి జాప్యం లేకుండా చట్టపరంగా త్వరగా పరిష్కరించాలని డిసిపి యోగేష్ గౌతమ్ సూచించారు. శనివారం చేవెళ్ల నియోజకవర్గం, శనివారం మోకిల పోలీసు స్టేషనును ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషనులోని నమోదు పుస్తకాలు, కేసుల నమోదు, పెండింగులో ఉన్న కేసుల వివరాలు, సిబ్బంది హాజరు పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడి దస్త్రాలను పరిశీలించారు. అదేవిధంగా స్టేషనులో ఏర్పాటు చేసిన క్లోజ్డ్ సర్క్యూట్ కెమెరాల పనితీరు, స్టేషను ఆవరణ పరిశుభ్రత, ప్రజలకు అందుతున్న సేవలు, ఫిర్యాదుల స్వీకరణ విధానంపై ప్రత్యేక దృష్టి సారించారు.. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, పెండింగులో ఉన్న కేసుల్లో జాప్యం ఉండకూడదని, ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ తనిఖీలో వృత్త పరిశీలకులు శ్రీనివాస్ రెడ్డి ఉప పరిశీలకులు సురేష్ గౌడ్, సాయికృష్ణ, పద్మ తదితరులు ఉప కమిషనర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## 13వ వార్డులో ప్రజలకు ముప్పుగా మారిన మురికి గుంతలు, భారీ రాళ్లు

### వెంటనే తొలగించాలని మున్సిపల్ అధికారులకు కాలనీవాసుల వినతి



**ఆమనగల్లు , జులై 25 (నినాదం):** ఆమనగల్లు మున్సిపాలిటీ 13వ వార్డులో జనావాసాలకు ఆనుకుని ఉన్న సర్వే నెం. 662/ఆ/2లో లోతట్టు మురికి గుంతలు, భారీ రాళ్లు, కంపచెట్లు ఉండటంతో ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారాయని వార్డు కౌన్సిలర్ పుల్లారెడ్డి శ్రీశైలం అనూష ఆధ్వర్యంలో కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. వర్షాకాలంలో మురికి నీరు నిల్వ ఉండటంతో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందని, విషసర్పాలు, పందులు సంచరిస్తూ ఇళ్లలోకి రావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. చిన్నారులు ఆడుకునే సమయంలో గుంతల్లో పడే ప్రమాదం ఉండటంతో పాటు భారీ వర్షాలకు మట్టి జారి పెద్ద రాళ్లు సమీప ఇళ్లపై పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని వెంటనే మురికి గుంతలు పూడ్చివేసి, భారీ రాళ్లు, కంపచెట్లను తొలగించి ప్రమాదాన్ని నివారించాలని కోరారు. ఈ వినతికి గుజ్జర్ గోపి, చాంద్ పాషా, కుర్షిదా బేగం, మానస, లక్ష్మమ్మ, కళావతి, అమృతమ్మ, జంగమ్మ, గుజ్జరి రాజు, ఆయిలు రాము, యాదగిరి, కృష్ణారెడ్డి చారి, పవన్ తదితర కాలనీవాసులు మద్దతు తెలిపారు.

## రూ,45 లక్షల సిసి రోడ్డుకు శ్రీకారం చుట్టిన మాజీ కార్పొరేటర్

### మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



**అల్వాల్, జులై 25 (నినాదం):** కాలనీలలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు. శనివారం గ్రీన్ ల్యాండ్ ఎంక్లేవ్ లో 45 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ కాలనీ వాసులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సిసి రోడ్డు నిర్మాణంతో స్థానికులకురాకపోకలు మరింతసౌకర్యవంతంగామారడంతోపాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలుగుతాయని పేర్కొన్నారు. పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా. నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కాంట్రాక్టర్లు కోరారు. అభివృద్ధిలో పనులు మైనంపల్లి హనుమంతరావుఅండదండలతో ముందుకు సాగుతున్న అన్నారు. ఈప్రారంభోత్సవ కార్యక్రమంలో కాలనీవాసులు కాలనీ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కుమార్, నేపాల్ రెడ్డి, సంతోష్, అంజయ్య, సంప్రీత్, రవీందర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, అబ్దుల్ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, వెంకటేష్ గౌడ్, సర్వేష్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, దిలీప్, సురేందర్ రెడ్డి ,సందీప్ రెడ్డి, దేవేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## "ఎస్ఐఆర్" కార్యక్రమంలో ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించిన.. బిఆర్ఎస్ఎల్‌పివిప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్





**కుత్బుల్లాపూర్, జులై 25 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు ఎస్ఐఆర్ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని తమ హక్కుగా, బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొనాలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే శ్రీ కేపీ వివేకానంద్ పిలుపునిచ్చారు. శనివారం పెట్‌బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా తన ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి సంబంధిత ఎన్నికల సిబ్బందికి సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఓటు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకొని ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. ప్రతి పౌరుడు తన కుటుంబ సభ్యులతో పాటు పొరుగువారు, స్నేహితులు, బంధువులను కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రోత్సహించాలని, ఓటు విలువను అందరికీ తెలియజేస్తూ ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఎన్యూమరేషన్ ఫారాలను సకాలంలో సమర్పించి ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓలు మహేశ్వరి, రాజ్‌కుమార్, బీఎల్ఏలు వినయ్, లావణ్య, ప్రసాద్ పాల్గొన్నారు

## పఠాన్‌చెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'షీ టీమ్స్' అవగాహన కార్యక్రమం



**పటాన్చెరు, జులై 25 (నినాదం):** పటాన్చెరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినుల రక్షణ, చట్టపరమైన హక్కులు మరియు సమగ్ర భద్రతను లక్ష్యంగా చేసుకుని పఠాన్ చెరువు 'షీ టీమ్స్' వింగ్ ఆధ్వర్యంలో "మహిళలు మరియు పిల్లల భద్రత" పై మంగళవారం విస్తృతఅవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు షీ టీమ్స్ బృందంలో ముఖ్యంగా ఎస్సై శ్యామ్‌సుందర్ మరియు హెడ్ కానిస్టేబుల్ శివశంకర్ హాజరై, ప్రస్తుత సమాజంలో మహిళలు, విద్యార్థుల భద్రతా ప్రాముఖ్యతను క్షుణ్ణంగా వివరించారు. గతంలో జరిగిన నిర్భయ సంఘటన, శంషాబాద్ డాక్టర్ లావణ్య ఉదంతం వంటి చేదు ఘటనలను ప్రస్తావిస్తూ, ఆపద సమయంలో విద్యార్థినులు, మహిళలు ఎలా అప్రమత్తంగా ఉండాలో వివరించారు. చిన్నపిల్లల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన 'పోక్సో చట్టం' విశిష్టతను తెలపడంతో పాటు 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్' వ్యత్యాసాలను ఉదాహరణలతో విద్యార్థులకు స్పష్టం చేశారు. లైంగిక వేధింపులు లేదా అసభ్య ప్రవర్తన ఎదురైనప్పుడు విద్యార్థినులు, విద్యార్థులు మౌనంగా ఉండకుండా వెంటనే స్పందించాలని పిలుపునిచ్చారు. అనవసర సోషల్ మీడియా వినియోగం వల్ల జరిగే నష్టాలను, సైబర్ క్రిమినల్స్ వేసే వలలను వివరిస్తూ, సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, "డ్రగ్స్ రహిత తెలంగాణ" సాధనలో యువత భాగస్వామ్యం కావలసి ఉందన్నారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, ప్రతి ఒక్కరూ రహదారి భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. కళాశాలకు వెళ్లే మార్గాల్లో గానీ, బహిరంగ ప్రదేశాల్లో గానీ ఆకతాయిల వేధింపులు ఎదురైతే భయపడకుండా షీ టీమ్స్‌ను ఆశ్రయించాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతూ ఆకతాయిల ఆటకట్టిస్తామని హామీ ఇచ్చారు. అత్యవసర వేళల్లో సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లను తెలిపారు: కళాశాల ప్రధానాచార్యులు ఆర్. వేంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలు, తమ హక్కులు మరియు సామాజిక బాధ్యతలపై అవగాహన కలిగి ఉండటం ఎంతైనా అవసరమని పేర్కొన్నారు. కళాశాలకు వచ్చి విద్యార్థులకు ధైర్యాన్ని, భద్రతా మెళకువలను నేర్పిన షీ టీమ్స్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అవగాహన సదస్సులో షీ టీమ్స్ బృందం, కళాశాల అధ్యాపకులు , ఇతర సిబ్బంది మరియు విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉద్యమ ఫలితమే కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా

### ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు



**కరీంనగర్, జులై 25(నినాదం):** నీట్ పరీక్షల్లో చోటుచేసుకున్న అక్రమాలపై దేశ రాజధానిలో విద్యార్థులు నెల రోజులుగా చేపట్టిన నిరంతర ఆందోళనల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం స్పందించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం శుభపరిణామమని ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు పేర్కొన్నారు. శనివారం రోజున మీడియాతో మాట్లాడుతూ, విద్యార్థుల న్యాయ మైన డిమాండ్లను ప్రభుత్వం ముందుగానే పరిగణనలోకి తీసు కుని ఉంటే ఉద్యమం మరింత ఉధృతం కాకుండా ఉండేదని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా సాగిన విద్యార్థుల ఆందోళన దేశ భవిష్యత్తుకు సంబంధించిన కీలక అంశంగా మారిందని, నిర్బంధాలతో ప్రజల గొంతును నొక్కలేమనే విషయం మరోసారి రుజువైందని వ్యాఖ్యానించారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై విచక్షణారహితంగా వ్యవహరించిన పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఆత్మహత్య కు పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 1 కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు. ప్రవేశ పరీక్షలు, ఉద్యోగ నియామకాల ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖాళీగా ఉన్న ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేసి నిరుద్యోగ యువతలో నెలకొన్న నిరాశను తొలగించాలని పోలాడి రామారావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో ఉమ్మడి జిల్లా ప్రజా సంఘాల నాయకులు కొత్తకొండ రవీందర్‌రావు, అండెం రమణారెడ్డి, జిల్లా అంజయ్య, విక్రమ నరసింహారావు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో ప్రభుత్వ పాఠశాలకు పునర్జీవం

### బోడబండ తాండా ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన డిఇఓ

### ఎల్లూరులో అక్షర ప్రైవేట్ పాఠశాలపై ఆకస్మిక తనిఖీ,

### నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్






**నాగర్ కర్నూల్ జులై 25 (నినాదం) :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుప రచడంతో పాటు విద్యార్థులకు నాణ్య మైన విద్య అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పనిచేయాలి జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) రమేష్ కుమార్ అన్నారు .శనివారం కొల్లాపూర్ మండలంలోని బోడబండ తాండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యా కార్యకలాపాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ప్రజావాణిలో అందిన ఫిర్యాదు మేరకు ఏల్లూరు గ్రామంలోని అక్షర ప్రైవేట్ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ముందుగా బోడబండ తాండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తరగతి గదులను పరిశీలించిన డీఈవో, విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభ్యాస సామర్థ్యాన్ని అంచనా వేశారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానం, విద్యార్థుల హాజరు, పాఠ్యాంశాల బోధన, పాఠశాల నిర్వహణ, విద్యా ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థుల్లో ఆంగ్ల భాషపై పట్టు పెంపొందించేలా ప్రతి ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఆంగ్ల మాధ్యమంలో సమర్థవంతంగా బోధన సాగించే విధంగా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో విశ్వాసాన్ని మరింత పెంచేలా ఉపాధ్యాయులు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని కోరారు. ఈ సందర్భంగా డీఈవో రమేష్ కుమార్ మాట్లాడుతూ...., బోడబండ తాండా ప్రభుత్వ పాఠశాల గత కొన్నేళ్లుగా విద్యార్థుల కొరతను ఎదుర్కొన్నదని తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో కేవలం ఇద్దరు విద్యార్థులు మాత్రమే ఈ పాఠశాలకు హాజరవుతుండటంతో పాఠశాల కొనసాగింపే ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఈ విద్యాసంవత్సరం ప్రారంభంలో ఒక్క విద్యార్థి కూడా నమోదు కాకపోవడంతో పాఠశాలను మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని గుర్తు చేశారు. అయితే గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు కలిసి చేసిన కృషి ఫలితంగా ప్రస్తుతం పాఠశాలలో 40 మంది విద్యార్థులు చేరడం ఎంతో సంతోషకరమైన విషయమని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలంటే సమాజం భాగస్వామ్యం అత్యంత అవసరమని, బోడబండ తాండా గ్రామస్తులు చూపిన చొరవ ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతోందని డీఈవో స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తోందని, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, నోట్‌బుక్స్, మధ్యాహ్న భోజనం, ఇతర విద్యా సామగ్రిని ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. ఈ అవకాశాలను వినియోగించుకొని ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. విద్యతో పాటు క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, విలువలతో కూడిన బోధన ప్రభుత్వ పాఠశాలల్లో అందుతోందని,పాఠశాల సందర్శన సందర్భంగా గ్రామస్తులు, మాజీ జడ్పీటీసీ హనుమంతు నాయక్ డీఈవోకు వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో ప్రీ–ప్రైమరీ తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిన నేపథ్యంలో మరో ఉపాధ్యాయుడిని నియమించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన డీఈవో సంబంధిత అంశాలను పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం కొల్లాపూర్ మండలంలోని ఏల్లూరు గ్రామంలో కొనసాగుతున్న అక్షర ప్రైవేట్ పాఠశాలను డీఈవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో తగిన మౌలిక వసతులు లేవని ప్రజావాణిలో అందిన ఫిర్యాదు నేపథ్యంలో ఈ తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల నమోదు వివరాలు, ఉపాధ్యాయుల అర్హతలు, హాజరు రిజిస్టర్లు, తరగతి గదుల పరిస్థితి, తాగునీరు, మరుగుదొడ్లు, భద్రతా ప్రమాణాలు, ఇతర సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీ అనంతరం మండల విద్యాధికారి (ఎంఈఓ)తో ఫోన్‌లో మాట్లాడిన డీఈవో రమేష్ కుమార్, మరోసారి పూర్తి స్థాయిలో తనిఖీ నిర్వహించి సమగ్ర నివేదికను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏ విద్యాసంస్థ పనిచేసినా ఉపేక్షించబోమని, విద్యార్థుల భవిష్యత్తుతో రాజీ పడే పరిస్థితిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ప్రైవేట్ పాఠశాలలు కూడా ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని డిఇఓ ఈ సందర్భంగా సూచించారు. డిఇఓ వెంట జిల్లా టెక్స్ట్‌బుక్ మేనేజర్ నరసింహ, ఎంఐఎస్ కోఆర్డినేటర్ స్వామి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఉన్నారు

## బొమ్మ రెడ్డి పల్లినీ సందర్శించిన డి ఎల్ పి ఓ.



**ధర్మారం జులై 25 (నినాదం) :** మండలంలోని బొమ్మ రెడ్డి పల్లి గ్రామాన్ని ఈరోజు జిల్లా పంచాయతీ అధికారి దేవకి దేవి సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా డంపింగ్ యార్డ్ ను అలాగే గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజులలో నీటి సమస్య ప్రధానంగా ఉంటుందని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలసిరి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ గ్రామంలో ఆచరించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టుకోవాలని ప్రజలకు వివరించారు. అలాగే వ్యవసాయ క్షేత్రాలలో ఫామ్ కాంపౌండ్ ఉపయోగించుకోవాలని అన్నారు అనంతరం గ్రామ నర్సరీలో మొక్కల పరిరక్షణ ను అడిగి తెలుసుకున్నారు . చెత్తను డంపింగ్ యార్డ్ లో మాత్రమే వేయాలని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సర్పంచ్ కు సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధార రాజకుమార్ కార్యదర్శి మానస పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ...

### కాంగ్రెస్ పార్టీ విజయమే.



**పాలేరు జులై 25( నినాదం):** గత కొద్ది రోజులు గా నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారం పై అటు విద్యార్థులు,ఇటు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటం ఫలితంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.... ఢిల్లీలో మొదలైన ఉద్యమం దేశ వ్యాప్తంగా నిరసనలకు కారణం అయిందన్నారు. నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంలో ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కేంద్రం లో అధికారంలో ఉన్న బీజేపీ తీరుపై ధర్నా చేపడితే వారిని అరెస్టుతో... దీనిపై దేశ వ్యాప్తంగా ధర్నాలు, నిరసనలు వెల్లువెత్తాయిన్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున చేపట్టిన ఆందోళనల కారణం గా కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయడం కాంగ్రెస్ పార్టీ విజయమన్నారు. ఇప్పటికైనా బిజెపి కి కనువిప్పు కలగాలని సూచించారు. కేంద్ర మంత్రి రాజీనామా తో పాటు ఇతర డిమాండ్లు కూడా వెంటనే కేంద్రం అమలు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ మరింత ఉద్యమాలను హెచ్చరించారు. ఈ ఉద్యమ కు సంఘీభావం తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు కేంద్రం అవలంబిస్తున్న ప్రజా విద్యార్థి, యువజన, కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు.

## విద్యార్థుల నైతిక విజయమే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

### తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు యంఏ. ఖాదర్ పాష



**వనపర్తి ప్రతినిధి, జులై 25 (నినాదం):** విద్యార్థుల నైతిక విజ యానికినిదర్శనమే కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అని తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షుడు యంఏ. ఖాదర్ షాష అన్నారు. నీట్ పేపర్ లీకేజీ దందా, పరీక్షల నిర్వహణలో అక్రమాలపై దేశవ్యాప్తంగావిద్యార్థి ఆందోళనల తీవ్రతకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తలవంచి తన పదవికి రాజీనామా చేయడం ప్రజాస్వామ్య పోరాటానికి దక్కినచారిత్రాత్మక విజయమని చెప్పారు. ఢిల్లీ జంతర్ మంతర్ వేదికగా 26 రోజుల పాటు సాగిన ఆమరణ నిరాహార దీక్షలు,కాక్రోచ్ జనతా పార్టీ విద్యార్థి సంఘాల సుదీర్ఘ నిరసనలు, దేశవ్యాప్తంగా వెల్లువెత్తిన ప్రజాస్వామ్యవాదుల గళం ముందు కేంద్ర ప్రభుత్వ అహంకా రంమోకరిల్లక తప్పలేదని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులపై లాఠీ ఛార్జీలు, రబ్బర్ బుల్లెట్లు, విషవాయువు ప్రయోగించి ఆందోళనను తొక్కిపెట్టాలని ప్రభుత్వం చూసిందన్నారు. అయినప్పటికీ పట్టువదలని ప్రజాశక్తి ముందు కేంద్రం దిగొచ్చిందని, విద్యార్థుల ప్రయోజనాల కోసమే రాజీనామా చేస్తున్నా అని మంత్రి చెప్తున్న మాటలు కేవలం తమ తప్పులను కప్పిపుచ్చుకునే సాకులు మాత్రమేనని అన్నారు. జూలై 16న ఫలితాలు వచ్చినా మే 3న జరిగిన పరీక్షల లీకేజీపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించడం, వచ్చే ఏడాది నుండి ఆన్‌లైన్ విధానం తీసుకొస్తామని ప్రకటించడం విద్యార్థులతిరు గుబాటుకు దక్కిన ఫలితమేనని ఆయన గుర్తు చేశారు. మంత్రి రాజీనామా కేవలం మొదటి అడుగు మాత్రమేనని, కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తును నాశనంచేసిన లీకేజీ మూలాలను, లబ్ధిపొందిన పెద్దలను బట్టబయలు చేయాలని అన్నారు. శాంతియుత నిరసనకారు లపై ఢిల్లీలో అమానుషంగా దాడి చేసిన పోలీసు అధికారులపై తక్షణమే పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, బాధ్యులైన ప్రతి విద్యార్థికి పూర్తిస్థాయి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని ఆపేదే లేదని ఆయన హెచ్చరించారు

## జలసిరి, ఎల్ నినో నివారణకు కీలక ప్రణాళికలు విడుదల

**ఆమనగల్లు, జులై 25(నినాదం):** ఆమనగల్లు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో 'జలసిరి చైతన్య కార్యక్రమం' మరియు 'ఎల్ నినో నివారణ చర్యలు' చేపట్టేందుకు అధికారులు రోజువారీ కార్యాచరణ షెడ్యూల్‌ను ఖరారు చేశారు. వ్యవసాయ విస్తరణాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, విఓలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థల భాగస్వామ్యంతో విస్తృత అవగాహన సమావేశాలు, గ్రామసభలు నిర్వహించాలని ఆదేశించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టడం, నీటి సంరక్షణ, భూగర్భ జలమట్టం పెంపు ద్వారా నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడం 'జలసిరి' లక్ష్యం. ఎల్ నినో ప్రభావంతో వచ్చే వర్షాభావ పరిస్థితులు, తీవ్ర ఎండల వల్ల పంటలకు జరిగే నష్టాన్ని నివారించేందుకు ప్రత్యామ్నాయ పంటలు, తక్కువ నీటితో పండే పంటల ఎంపిక, చుక్కల సేద్యం, సకాలంలో నీటి యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల వ్యవసాయ అధికారి రైతులను కోరారు.

ఆదివారం । తెలంగాణ
26 జూలై 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం



## వి ఓ బిల్డింగ్స్ కు స్థలాల పరిశీలన చేసిన మండల అధికారి అంభటి.శ్రీధర్ రాజు

**తల్లాడ, జూలై 25(నినాదం )**
మండల కేంద్రం మరియు గ్రామీణ ప్రాంతాల్లో వి ఓ బిల్డింగ్స్ ప్రభుత్వం మంజూరు చేసినది. దీనిలో భాగంగా తల్లాడ మండలానికి మొత్తం 50 రావడం జరిగింది.ఐతే వాటిల్లో ఇప్పటి వరకు 24 కట్టడం జరుగుతుంది. మరో 4 వి ఓ బిల్డింగ్స్ కు స్థలాలు నిర్ధారణ చేయడం జరిగింది. ఐతే మిగతా కొన్ని చోట్ల వి ఓ బిల్డింగ్ లు కట్టడానికి స్థలాలు నిర్ధారణ చేయవలిసి ఉన్నది దీనిలో భాగంగా శనివారం మండల అధికారులు వి ఓ బిల్డింగ్స్ కోసం స్థలాలు పరిశీలన చేశారు.వి ఓ బిల్డింగ్ ఒక్కో భవనానికి ప్రభుత్వం 10 లక్షలు కేటాయించినది. మహిళా సంఘాల సభ్యులు అందరూ ఒకే చోట చేరి సమావేశాలు నిర్వహించడం కోసం ఉపయోగపడతాయి.గ్రామ సమాఖ్యల రికార్డుల భద్రత,ఆర్థిక లావాదేవీలు, మరియు ప్రభుత్వ పథకాల అమలకు ఇ వి ఓ బిల్డింగ్స్ కీలకంగా ఉపయోగపడతాయాని మహిళలు ఆర్థికంగా ఎదగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నట్టు మండల ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ అంబటి శ్రీధర్ రాజు, ఎమ్మార్వో కరుణాకర్ రెడ్డి,ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మా రెడ్డి,పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ముస్లింల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలి

**ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**

**కామారెడ్డి రూరల్ జూలై 25 ( నినాదం ) :**
దేశవ్యాప్తంగా ముస్లింలతో పాటు ఇతర బలహీన వర్గాల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ,ప్రజాస్వామ్య విలువల సంరక్షణ,ఓటరు హక్కుల రక్షణ వంటి కీలక అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది.ఈ సందర్భంగా ప్రత్యేక ఓటరు జాబితాల సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియపై ఆందోళన వ్యక్తం చేసిన పలువురు నాయకులు,ఈ ప్రక్రియలో ప్రతి అర్హుడైన పౌరుడి ఓటు హక్కు రక్షించబడేలా ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. ముఖ్యంగా ముస్లింలు,దళితులు,ఆదివాసీలు,వెనుకబడిన వర్గాలు, ఇతర బలహీన వర్గాలకు చెందిన ఓటర్ల హక్కులు ఎలాంటి అన్యాయానికి గురికాకుండా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించిందని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్నారు.దేశంలోని ప్రతి పౌరుడి హక్కులను కాపాడటం ప్రతి ప్రజాస్వామ్య వ్యవస్థ యొక్క బాధ్యత అని ఆయన అన్నారు.రాజ్యాంగ విలువలు, లౌకికవాదం,సామాజిక న్యాయం మరియు సమానత్వాన్ని పరిరక్షించేందుకు సమాజంలోని అన్ని వర్గాలు ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో జమ్మూ మరియు కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ,మాజీ రాజ్యసభ సభ్యుడు మహమ్మద్ అదీబ్,మాజీ కేంద్ర విదేశాంగ మంత్రి సల్మాన్ ఖుర్షీద్‌తో పాటు పలువురు ప్రముఖులు,మేధావులు,న్యాయవాదులు,సామాజిక కార్యకర్తలు మరియు ముస్లిం సమాజ ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన ఆవుల రాజిరెడ్డి...

**కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు నాయకులు**

**వెల్దుర్తిమాసాయిపేట, జూలై 25 (నినాదం):**



నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి శనివారం నాడు మాసాయిపేట మండల కేంద్రంలో కొనసాగుతున్న (ఎస్ఐఆర్ స్పెషల్ ఐఎన్‌టిఈఎన్ఎస్ ఐవిఈఆర్ ఈవిఐఎస్ఓ యెన్) ప్రక్రియను నర్సాపూర్ నియోజకవర్గ ఎస్ ఐ ఆర్ కోఆర్డినేటర్ అన్వేష్ రెడ్డితో కలిసి సందర్శించి పరిశీలిం చారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులను ప్రక్రియ పురోగతి గురించి అడిగి తెలుసుకుని, పారదర్శకంగా మరియు సమర్థవంతంగా నిర్వహించాలని సూచిం చారు. అనంతరం నూతన నర్సాపూర్‌లోని శ్రీ సాయి కృష్ణ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కౌడిపల్లి మండలం ధర్మసాగర్ మాజీ సర్పంచ్ పుండరీకం గౌడ్, వార్డు సభ్యులు జీవన్ గౌడ్, హేమ్లా, స్వామితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు మరియు ప్రజల విశ్వాసమే పార్టీలోకి చేరికలకు కారణమని అన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీలో సముచిత గౌరవం, గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని పేర్కొన్నారు.



## ఎస్ ఐ ఆర్ ను సద్వినియోగం చేసుకోవాలి

**అమరచింత, జూలై 25, (నినాదం):**
ఓటర్ సవరణ జాబితా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అమరచింత మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అజయ్ కోరారు. అమరచింత మండల కేంద్రంలోనిఅంగన్వాడీ కేంద్రం లో శనివారం 5వ వార్డు నందు బి ఎల్ ఓ రేణుక లత అధ్యక్షతన ఎస్ ఐ ఆర్ పై రాజకీయ పార్టీ లసమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా అర్హులైనటువంటి ప్రతి ఓటును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు 231 పోలింగ్ బూత్ లో 838ఓట్ల కు గానుఓటర్ల కు ఫారం లు పంపిణీ చేయగా బి ఎల్ ఓకు 701ఓటర్లుతిరిగి ఇచ్చారనిఇంకా 137మంది ఓటర్లు ఇవ్వాల్సి ఉందని వారు ఈ నెల 31లోపు ఫారం లు అందించాలని కోరారు. ఆగష్టు 3లోపు ఆన్లైన్ లో పూర్తి ఓట్ల వివరాలు నమోదు చేయాలనీఅన్నారు.ఓట్లు కలిగి ఉండి చనిపోతే వారి మరణధ్రువీకరణ పత్రం లు పెట్టి ఇవ్వాలని సూచించారు. అర్హులైనప్రతి ఒక్క ఓటు పోకుండా కాపాడు కోవాల్సిన బాధ్యత బి ఎల్ ఓ డిఎల్లో పాటు అన్ని రాజకీయ పార్టీ లు ఎస్ ఐ ఆర్ కు సహకరించా లని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం లో సిపిఎం మండలకార్యదర్శి వర్గ సభ్యులు యస్. అజయ్ సిపిఐ మండలనాయకులు ఎర్రన్న బి ఆర్ ఎస్ మండలనాయకులు రాజశేఖర్ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జి రవి జిపిఓ లు శ్రీనివాసులు.వెంకటన్న యస్. ప్రశాంత్ కిషోర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు..

## పలు ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు

**మంథని జూలై 25 ( నినాదం):**
హిందువుల తొలి పండుగ అయిన తొలి ఏకాదశి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మంథనిలోని గోదావరికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కుటుంబ సమేతంగా ఉదయం నుంచే స్థానిక గోదావరీ తీరంలో పుణ్య స్నానాలు ఆచరించారు. మహిళలు గోదావరి తీరంలో సైకత లింగాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. తీరంలోని శివలింగం, శ్రీ గౌతమేశ్వర స్వామి, శ్రీ హనుమాన్, సురాభం దేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివ సత్తుల పూనా కాలతో మంథని గోదావరి తీరం సందడిగా మారింది. ట్రాఫిక్ ఇబ్బం దులు తలెత్తకుండా పోలీసులు ప్రత్యేకంగా బందో బస్తు నిర్వహించారు. తొలి ఏకాదశి పండుగ సందర్భం గా పట్టణంలోని ప్రజలు పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు జరి పారు. డివిజన్ పరిధిలో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ గోదావరి తీరాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో 20 కోట్ల వ్యయం తో అభివృద్ధి పనులు చేపడతమన్నారు. రానున్న రోజుల్లో అభివృద్ధి సంక్షేమం మౌలిక సదుపా యాలకు నిరంతరం కృషి చేస్తామన్నారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, కౌన్సిలర్లు, మంథని సిఐ బుద్దే స్వామి, ఎస్సై సందీప్ కుమార్ అధికారులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



**రాజరాజేశ్వరి శివ పంచాయతన ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతం**

**మల్హర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలం పెద్దతుండ్ల గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరి శివ పంచాయతన ఆలయంలో తొలి ఏకాదశి సందర్భంగా వేద త్రిపుర పీఠం ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, వేద మంత్రోచ్చారణల మధ్య ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.వ్రత కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన శ్రీ మోతే విశ్వనాథం గురువుగారి శిష్య బృందానికి గ్రామస్తులు, భక్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు నిర్వహించి సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు.

**100వ వారానికి చేరిన హనుమాన్ చాలీసా పారాయణం**

**భిక్కనూరు :** భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలోని దాసాంజనేయ స్వామి ఆలయంలో ప్రతి శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న హనుమాన్ చాలీసా పారాయణం శనివారం 100వ వారానికి చేరుకుంది. ఈసారి 100వ వారం తొలి ఏకాదశి రోజున రావడంతో భక్తులు దీనిని విశేష పుణ్య సందర్భంగా భావించి పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి, భక్తులు సామూహికంగా హనుమాన్ చాలీసా పారాయణంలో పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న ఈ పారాయణం నిరంతరం విజయవంతంగా కొనసాగాలని భక్తులు ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హనుమంతుని నామస్మరణతో ఆలయ ప్రాంగణం కళకళలాడింది.

**లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో..**

**హుజూర్నగర్, (మఠంపల్లి) :** శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానము మట్టపల్లి మహాక్షేత్రములో శనివారము తొలిఏకాదశి పర్వదినము సంద ర్భంగా ఉదయం గం 5–00ల నుండి వేదమం త్రాలతో దేవస్థాన అర్చకులు శ్రీ స్వామి వారికి విశేష అర్చనలు, అభిషేకములు జరిగినవి. దేవస్థానం నందు చౌటపల్లి గ్రామం భక్త బృందం వారిచే శ్రీ నారసింహ నామ ఏకానాం భజన కార్యక్రమములు జరుగుచున్నవి. దేవస్థానమునకు అనుబంధముగా ఉన్న శ్రీ పార్వతీరామలింగేశ్వర స్వామి వారి దేవస్థానము నందు శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకములు జరిగినవి. ఇట్టి పర్వదినం రోజున భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా షవర్సు మరియు దుస్తులు మార్చుకొను గదులు మరియు పార్కింగ్ మరియు లడ్డూ పులిహోర ప్రసాద ములు తయారు చేయబడినవి. తొలిఏకాదశి పండుగ సందర్భంగా దేవస్థాన ప్రాంగణములో గల అన్నదాన సత్రముల కమిటీల వారు అన్నదానములు నిర్వహించినారు. తొలిఏకాదశి పర్వదినము సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో శ్రీ స్వామి వారిని దర్శించుకొన్నారు. ఇట్టి కార్యక్రమములో అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణాధికారి టి.వి.చలపతి మరియు ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి.**

**కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని శ్రీనివాస నగర్‌లో గల శ్రీ శ్రీనివాస అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, తొలి ఏకాదశి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి స్థానిక పార్టీ ముఖ్య నేతలతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ సుఖః శాంతులతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో ఆనందంగా జీవించాలని స్వామివారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ,డివిజన్ అధ్యక్షులు బొమ్మ వెంకటేశ్వర రెడ్డి (తాతి రెడ్డి) , వరగాని వాసు , కొలన్ జీవన్ రెడ్డి, మురళి , డీసీసీ ప్రధాన కార్యదర్శి రావూరి మాళేశ్వర రావు , స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

**భక్తులతో కిటకిట లాడిన ఆలయాలు**

**అల్వాల్, :** తొలి ఏకాదశి. శనివారం కావడంతో పలు ఆలయాలు దగ్గర ఉదయం నుండే బారులు తీరిన భక్తులు అల్వాల్ లో శ్రీ బాలాజీ వెంకటేశ్వర ఆలయం శివాలయం పండరీనాద ఆలయం శనివారము తొలిఏకాదశి పురస్కరించుకొని భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారిని దర్శించుకున్నచో అనుగ్రహంతో ఇంట్లో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, మరియు అష్టైశ్వర్యాలు కలుగుతాయని భక్తుల నమ్మకం.

**భక్తులతో కిటకిటలాడిన విష్ణు ఆలయాలు**

**ఆమనగల్లు :** ఆమనగల్లు పట్టణంతో పాటు మైసిగండిలోని శ్రీ మహావిష్ణు ఆలయాలు తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే అధిక సంఖ్యలో భక్తులు ఆలయాలకు చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో విష్ణు సహస్రనామ పారాయణం, భజనలు, హారతులు వైభవంగా జరిగాయి. భక్తులు ఉపవాస దీక్షలు పాటిస్తూ కుటుంబ సభ్యుల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని ప్రార్థించారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు పెద్ద సంఖ్యలో ఆలయాలను సందర్శించడంతో గోవింద నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి, తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.




# మానసిక వికలాంగుడు హత్య కలకలం

**దోషులను కఠినంగా శిక్షించాలి**

**ఎన్‌పీఆర్‌డీ ఇండియా వరంగల్ జిల్లా అధ్యక్షుడు అడ్డ రాజు డిమాండ్.**

**నల్లబెల్లి,జూలై 25(నినాదం):**
వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం నాచినపల్లి గ్రామానికి చెందిన మానసిక వికలాంగుడు ముస్కల సాంబరెడ్డి హత్య ఘటనపై వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ ఇండియా) వరంగల్ జిల్లా అధ్యక్షుడు అడ్డ రాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యుడే అత్యంత దారుణంగా దాడి చేసి హత్య చేయడం మానవత్వాన్ని మంటగలిపే ఘటన అని ఆయన పేర్కొన్నారు. రక్షణ కల్పించాల్సిన కుటుంబ సభ్యులే వికలాంగులపై దాడులకు పాల్పడటం సమాజం తలదించుకునే విషయమని అన్నారు. ఈ ఘటన వికలాంగుల భద్రతపై తీవ్రమైన ఆందోళన కలిగిస్తోందని, ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ఇలాంటి ఘటనలను అత్యంత తీవ్రంగా పరిగణించాలని



కోరారు. బాధితుడు మానసిక వికలాంగుడు కావడంతో సాధారణ హత్య కేసుతో పాటు వికలాంగుల హక్కుల చట్టం--2016 (ఆర్ పి డబ్ల్యు డి యాక్ట్--2016)లోని సంబంధిత నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారించి బాధిత కుటుంబానికి త్వరితగతిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.మానసిక, శారీరక వికలాంగుల రక్షణ కోసం ప్రత్యేక భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయాలని, వికలాంగులపై జరిగే దాడులు, వేధింపుల విషయంలో ప్రభుత్వం రాజీపడకుండా చట్టాలను కఠినంగా అమలు చేయాలని అడ్డ రాజు కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వికలాంగులు సమాజంలో అత్యంత బలహీన వర్గం. వారిపై జరిగే దాడులు అత్యంత హేయమైనవి. ముస్కల సాంబరెడ్డి హత్య కేసులో పోలీసులు వేగంగా స్పందించి నిందితుడికి చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలి. లేకపోతే ఎన్‌పీఆర్‌డీ ఇండియా ఆధ్వర్యంలోరాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతాం అని హెచ్చరించారు. వికలాంగుల హక్కుల చట్టం--2016 ప్రకారం వికలాంగులపై హింస, వేధింపులు, దాడులు తీవ్రమైన నేరాలని గుర్తుచేస్తూ, ఇలాంటి ఘటనల్లో చట్టం పూర్తి స్థాయిలో అమలై బాధిత కుటుంబానికి న్యాయం జరగాలని ఎన్‌పీఆర్‌డీ ఇండియా డిమాండ్ చేసింది.



## గ్రామాన్ని నాగర్‌కర్నూల్ జిల్లాలో విలీనం చేయాలని అఖిలపక్ష డిమాండ్

**40వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు**

**రేవల్లి జులై 25 (నినాదం):**
వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని తలుపునూరు గ్రామాన్ని నాగర్‌కర్నూల్ జిల్లాలో విలీనం చేయాలనే డిమాండ్‌తో అఖిల పక్షం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 40వ రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, తలుపునూరు గ్రామ ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం గౌరవించి గ్రామాన్ని నాగర్‌కర్నూల్ జిల్లాలో విలీనం చేయాలని కోరారు. ఈ అంశంపై ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ దీక్షలో అఖిలపక్ష నాయకులు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువకులు, తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ తయారీలో నాణ్యత

# ఖచ్చితత్వానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్**

**కామారెడ్డిప్రతినిధి, జూలై 25(నినాదం)**
జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ తయారీలో నాణ్యత, ఖచ్చితత్వానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కామారెడ్డి కలెక్టరేట్‌లో క్షేత్రస్థాయి సిబ్బందికి నిర్వహించిన ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, జిల్లా జనగణన హ్యాండ్ బుక్ తయారీలో నాణ్యత, ఖచ్చితత్వానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఢ ప్రధాన జనగణన అధికారి ఆశిష్ సంగ్వాన్ సూచించారు. జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ తయారీ ప్రక్రియలో ప్రతి దశను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ, సమాచార సేకరణలో నాణ్యత, ఖచ్చితత్వం మరియు పారదర్శకతను పాటించాలన్నారు. జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ జిల్లా సామాజిక, ఆర్థిక, భౌగోళిక, పరిపాలనా వివరాలకు ప్రామాణిక ఆధార గ్రంథంగా ఉపయోగపడుతుం దని తెలిపారు.




అందువల్ల ప్రతి సమాచారాన్ని సంబంధిత రికార్డులతో సరిపోల్చి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు చేయాలని సూచించారు. శిక్షణలో అందించిన మార్గదర్శకాలను క్షేత్రస్థాయి సిబ్బంది పూర్తిగా అవగాహన చేసుకుని, వాటిని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, రెవెన్యూ, ప్రణాళిక (ప్లానింగ్) తదితర శాఖలతో సమన్వయం చేసుకుంటూ నిర్ణీత గడువులోగా నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. నాణ్యమైన సమాచారంతో జిల్లా జనగణన హ్యాండ్‌బుక్‌ను సకాలంలో సిద్ధం చేయడం ప్రతి అధికార బాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, హైదరాబాద్‌కు చెందిన జనగణన అధికారి రమణ, సి.పి.ఓ రఘునందన్, సూపరింటెండెంట్ రాజేశ్వర్ తదితరులు పాల్గొని, సిబ్బందికి సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించి అవసరమైన సూచనలు చేశారు. అలాగే క్షేత్రస్థాయి సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆమనగల్లు మున్సిపాలిటీలో రూ.25 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

**ఆమనగల్లు, జూలై 25(నినాదం):**
మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో రూ.25 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. పనులను నిర్ణీత గడువులోగా, నాణ్యతా ప్రమా ణాలతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చైర్మన్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఆంజనేయులు, మాజీ వార్డు సభ్యులు పూసల సత్యం, స్థానిక నాయ

ఆదివారం । తెలంగాణ
26 జూలై 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ యువ చైతన్యం సాధించిన ఘన విజయం



**నల్లబెల్లి, జూలై 25 (నినాదం):**
నీట్ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలు, వరుస ప్రశ్నపత్రాల లీకేజీలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి డిమాండ్ చేశారు. శనివారం నల్లబెల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ప్రశ్నపత్రాల లీకేజీల కారణంగా దేశవ్యాప్తంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పన్నెండేళ్లలో వందకు పైగా ప్రశ్నపత్రాల లీకేజీలు చోటుచేసుకోవడం వల్ల కోట్లాది మంది విద్యార్థులు, నిరుద్యోగ యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత గత కొన్ని వారాలుగా ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు చేపడుతూ విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని అన్నారు. ప్రజల ఆకాంక్షలను గౌరవించని ప్రభుత్వం రామరాజ్యం గురించి మాట్లాడడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు. ప్రజల అభిప్రాయానికి విలువనిచ్చిన శ్రీరాముడి ఆదర్శాలను ప్రస్తావిస్తూ పాలకులు మాట్లాడుతున్నప్పటికీ, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిన్న ఘటనల్లో నైతిక బాధ్యత వహించకపోవడం వారి వైఖరికి నిదర్శనమని కుమారస్వామి పేర్కొన్నారు. యువత, విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వం, ఆందోళన చేస్తున్న వారిపై కఠిన వైఖరిఅవలంబించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ప్రశ్నపత్రాల లీకేజీల అంశంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ అసలు సమస్యను పక్కదారి పట్టిస్తున్నాయని ఆయన ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడే దిశగా అన్ని రాజకీయ పార్టీలు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. యువత స్వచ్ఛమైన రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుకు వచ్చినప్పుడే అవినీతి, ఆధిపత్య రాజకీయాలకు ముగింపు పలికి పారదర్శక వ్యవస్థ ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల ఆందోళనలను సానుకూలంగా పరిగణించి పరీక్షల నిర్వహణలో పారదర్శకతను తీసుకురావాలని, ప్రశ్నపత్రాల లీకేజీలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల విశ్వాసాన్ని పునరుద్ధరించే చర్యలు చేపట్టాలని బీసీ హక్కుల సాధన సమితి డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుమ్మడి వేణు, ముసికె భరత్, మండల నాయకులు కడియాల క్రాంతికుమార్, మామిండ్ల పెద్ద ఐలయ్య, పరికి కోర్నేలు, కొనకటి రమేష్, అహ్మద్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.



**పాలేరు :** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత సాగించిన ఉద్యమానికి దక్కిన విజయమని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు అన్నారు..న్యాయమైన డిమాండ్ల కోసం లాఠీచార్జీలు,నిర్బంధాలను ఎదుర్కొంటూ పోరాడిన విద్యార్థుల ధైర్యసాహసాలకు అభినందనలు..ఈ ఉద్యమం యువత ఐక్యంగా పోరాడితే మార్పు సాధ్యమేనని మరోసారి నిరూపించింది,కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల ఆకాంక్షలను గౌరవించి విద్యా వ్యవస్థలో అవసరమైన సంస్కరణలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాం...యువత కు, విద్యార్థులకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు..

## దేశంలో మహిళలు, యువత పోరాటాలకు ఈ విజయం స్ఫూర్తి

**- రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్**



**చేవెళ్ళ :** నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ఈ దేశ యువ చైతన్యం సాధించిన ఘన విజయమని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ అన్నారు. దేశంలో మహిళలు, యువత చేస్తున్న పోరాటాలకు ఈ విజయం స్ఫూర్తినిస్తుందని ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే అవినీతి బురదలో నిండా మునిగిపోయిన బీజేపీ కూటమి ప్రభుత్వానికి పతనం మొదలైందని ఆమె అన్నారు. విద్యా వ్యవస్థతో పాటు అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించి, దేశ యువత ఆశలను, ఆశయాలను అధికార మదంతో అణచివేయాలని చూసిన మోడీ నియంతృత్వానికి రోజులు దగ్గర పడ్డాయని శ్రీజ్యోతి భీమ్ భరత్ విమర్శించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో ఈ దేశ యువత పోరాటాన్ని ఆపబోదని, రాబోయే కాలంలో అన్ని శాఖల మంత్రులు, మోడీతో సహా గద్దె దిగాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు. ఈ దేశ యువత చేస్తున్న పోరాటంలో వారితో పాటు నిలిచి లాఠీ దెబ్బలు తిని, అక్రమ అరెస్టులకు సైతం సిద్ధపడిన కాంగ్రెస్ అధినాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల పోరాట స్ఫూర్తి తమకు ఆదర్శమని తెలిపారు. ఈ సందర్భంగా వెన్నుచూపకుండా మోడీ నియంతృత్వానికి వ్యతిరేకంగా, జాతి, కుల, మత, ప్రాంతీయ భేదాలను తొలగిస్తూ పోరాడి, విజయం సాధించిన ఈ దేశ యువత పోరాట స్ఫూర్తిని శ్రీజ్యోతి భీమ్ భరత్ అభినందించారు.



## రీ సర్వేతో భూ సమస్యల పరిష్కారం.. అదనపు కలెక్టర్ నగేష్

**వెల్దుర్తి మాసాయిపేట, జూలై 25 (నినాదం)**
ప్రభుత్వ ఆదేశం ప్రకారం జిల్లాలో భూముల రీ సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. శనివారంనాడు జిల్లాలోని మాసాయిపేట మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమానికి ఏడి ల్యాండ్ సర్వే కిషన్ ,మండల తహసిల్దార్ తో కలిసి అదనపు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల సర్వే, రీ సర్వే తో భూ సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందని, భవిష్యత్తులో భూమి వివాదాలు లేకుండా రికార్డులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రికార్డులు, మోకా, పట్టాదారుల వివరాలు ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలోని భూములకు సంబంధించి హద్దులు నిర్ధారించడం జరుగుతుందని, తద్వారా గ్రామానికి సంబంధించిన భూమి స్పష్టత వస్తుందని, ప్రభుత్వ భూములు సైతం నిర్ధారణ అవుతాయని తెలిపారు. పట్టా కలిగి ఉండి మోకాపై లేకపోవడం, మోకాపై ఉండి పట్టా కలిగి ఉండకపోవడం అంశాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం భూములను ఆక్రమించినట్లయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. సర్వే ప్రక్రియ సమగ్రంగా నిర్వహించి మ్యాపింగ్ చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో భూ సమస్యలు తలెత్తినట్లయితే న్యాయపరమైన చర్యలకు సులభతరమవుతుందని, మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ చర్యలలో భాగంగా నిబంధనల ప్రకారం సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, న్యాయపరంగా రావలసిన భూమి అందుతుందని తెలిపారు. భూములలో కబ్జాదారుల జాబితా తయారు చేయడం జరుగుతుందని, పట్టా భూముల సర్వే అనంతరం రికార్డులను సరి చూసి సర్వే నెంబర్ల ప్రకారం హద్దుల నిర్ధారణ జరుగుతుందని, పట్టాలో ఒక సర్వే నెంబరు, మోకాలో ఒక సర్వే నెంబరు అంశాలపై మ్యాపింగ్ ప్రకారం పకడ్బందీగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మ్యాపింగ్ తయారు తర్వాత మార్పులు కష్టతరమని, భూములకు సంబంధించి స్పష్టమైన వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. సర్వేయర్లు, ప్రజల సహకారంతో సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని తెలిపారు. అనంతరం పోతంశెట్టిపల్లి గ్రామంలో చెరువు సి ఖశీ భూమిని అదనపు కలెక్టర్ నగేష్ పరిశీలించి ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా పరిరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందని తగు చర్యలు తీసుకోవాలని తాసిల్దార్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏడి ల్యాండ్ సర్వే కిషన్, మాసాయిపేట తాసిల్దార్ రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## గిరిజన నిరుపేద కుటుంబాలకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ

**తల్లాడ, జులై 25(నినాదం )**
గిరిజన, కోయ నిరుపేద కుటుంబాలకు సిడిసి (కమ్యూనిటీ డెవలప్మెంట్ సెంటర్), కింగ్ ఆఫ్ ద కింగ్డమ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో శనివారం బియ్యం నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. వీటిని తల్లాడ టిసిసి అధ్యక్షులు ఖమ్మంపాటి ఇశ్రాయేలు చేతుల మీదుగా కొత్తమేడేపల్లిలోని గిరిజన చిన్నారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్య మంత్రిత్వ శాఖ మినిస్ట్రీస్ అధ్యక్షులు వంగల రత్న ప్రసాద్ ఆర్థిక సహాయ సహకారాలతో ఈ కుటుంబాలకు చేయూత అందించినట్లు తెలిపారు. సమాజంలో పేద కుటుంబాలను ఆదుకునే ఉద్దేశంతో ఈ సంస్థ స్థాపించడం జరిగిందని వారి ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు గొల్లమందల దేవా సహాయం, గుంటి బాబురావు, రావూరి కృష్ణయ్య, తిమోతి తదితరులు పాల్గొన్నారు.



# వైరా రిజర్వాయర్ ఆయకట్టు భూములకు సాగునీరు వెంటనే విడుదల చేయాలి

**సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్**

**వైరా, జులై 25 (నినాదం ):**
వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలోని రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే సాగునీటిని విడుదల చేయాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని, నీటిపారుదల శాఖ అధికారులను డిమాండ్ చేశారు. సిపిఎం వైరా రూరల్, టౌన్ కమిటీల పిలుపు మేరకు శనివారం రైతులు మధిర రింగ్ రోడ్డు నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి వైరా నీటిపారుదల శాఖ (ఐబి) కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రాజెక్టు డీఈ నాగబ్రహ్మంకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సీతారామ కాల్వ ద్వారా నీరు వస్తుందని ప్రకటించి తొలుత వైరా ప్రాజెక్టు ఆయకట్టుకు వరి సాగు కోసం పరిమితంగా నీటిని విడుదల చేసిన ప్రభుత్వం, అనంతరం ఎల్నినో ప్రభావం పేరుతో మధ్యలోనే నీటివిడుదల నిలిపివేయడంవల్ల ప్రాజెక్టు పరిధిలోని సుమారు 25 వేల ఎకరాల సాగుభూములు బీడుభూములుగా మారే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, అధికారుల ముందుచూపు లేని నిర్ణయాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ప్రస్తుతం వైరా ప్రాజెక్టులో నీటిమట్టం 16.6 అడుగులు ఉండటంతో పాటు సీతారామ కాలువల ద్వారా




నిరంతరం నీరు వస్తున్నందున సాగునీటిని విడుదల చేయడానికి ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. గతంలో ప్రాజెక్టులో 10--12 అడుగుల నీరు మాత్రమే ఉన్నప్పటికీ ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేసి పంటలను కాపాడిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రస్తుతం నీటి లభ్యత అనుకూలంగా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి వైరా ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సాగునీటిని విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం కొనసాగిస్తే ఆయకట్టు పరిధిలోని రైతులు, రైతు సంఘాలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలను ఐక్యం చేసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే రైతాంగమే స్వయంగా కాలువలకు నీటిని విడుదల చేసుకునే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, వైరా మున్సిపల్ కౌన్సిలర్ కిన్నెర కృష్ణ, అష్టగుర్తి సర్పంచ్ కంచర్ల అనిత, పార్టీ నాయకులు మచ్చా మణి, తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, మాగంటి తిరుమలరావు, చెర్కుమల్లి కుటుంబరావు, మల్లెంపాటి రామారావు, కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు, తోట కృష్ణవేణి, ఎస్. వెంకటరెడ్డి, ద్రోణాదుల నాగేశ్వరరావు, చిత్తారు నాగరాజు, కంచర్ల నాగేశ్వరరావు, వీసీ సత్యనారాయణ,ముత్తమాల విజయరాజు, బాణాల కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.





## గణేష్ నగర్ డివిజన్‌లో "సర్" హెల్ప్ డెస్క్ ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి.

**కుత్బుల్లాపూర్, జూలై 24 (నినాదం)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 284 గణేష్ నగర్ డివిజన్ చేరుకుపల్లి కాలనీలో మాజీ కార్పొరేటర్ కూన గౌరీష్ గౌడ్ ఏర్పాటు చేసిన "సర్" హెల్ప్ డెస్క్ కార్యక్రమం ప్రారంభోత్సవానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించడం, అవసరమైన సమాచారం అందించడం, నమోదు ప్రక్రియలో సహాయ సహకారాలు అందించేందుకు హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.
ఈ సందర్భంగా హన్మంత రెడ్డి మాట్లాడుతూ "సర్" కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఓటర్లకు అవసరమైన సహాయం అందించడంలో హెల్ప్ డెస్క్‌లు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి అర్హులైన ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి సెక్రటరీ ఎం.డి జాకీర్, గడ్డం రాజేందర్ రెడ్డి, ఖయ్యూమ్ పాష, జెస్సీ, రమేష్, సురేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రామ్ చందర్, మహిళా కాంగ్రెస్ నాయకులూ, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బర్త్ డే వేడుకలతో బయటపడిన వర్గపోరు

- **బర్త్ డే వేడుకల కోసం పోటీపడిన దిండిగాలా - హరిప్రియ వర్గీయులు**
- **తక్కెళ్ళపల్లి రవీందర్ హెచ్చరికలు బేకాతర్**
- **అయోమయం లో పార్టీ క్యాడర్**
- **కారు చిచ్చుతో కాంగ్రెస్ వైపు మల్లుతున్న కార్యకర్తలు చూపు**




**ఇల్లందు, జూలై 24,(నినాదం ):**
నిన్న మొన్నటి వరకు వరకు నివురుగప్పిన నిప్పులా ఉన్న బిఆర్ఎస్ లో అన్ని వర్గ పోరు ఏకంగా బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు సందర్భంగా బహిర్గతమైంది.. ఆయన వేడుకలను రెండు వర్గాలుగా చీలిన హరిప్రియ అభిమానులు దిండిగాల అనుచరులు వేరువేరుగా వేడుకలు వహించి వర్గ పోరును తేట తేలం చేశారు.. తమ మధ్య ఎలాంటి వర్గ పోరు విభేదాలు లేవంటూనే ఎవరికి వారే వేడుకలు నిర్వహించి అటు పార్టీలో ఇటు కార్యకర్తలు అటు ప్రజలు చర్చించుకుంటున్న అంశాన్ని నిజం చేసి నిరూపించారు.

**పోటా పోటీగా రెండు వర్గాల వేడుకలు...**
మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ఆధ్వర్యంలో తన బర్త్ డే వేడుకలను అట్టహాసంగా నిర్వహించవద్దని దేశవ్యాప్తంగా నీట్ అంశంలో విద్యార్థులు చేస్తున్న ఆందోళన, వారిపై బిజెపి ప్రభుత్వం చేసిన లాఠీ చార్జ్ ధమనకాండ కు సంఘీభావంగా ఆందోళన కార్యక్రమాలు చేయాలే తప్ప నా బర్త్ డే వేడుకలు నిర్వహించవద్దని తెలియజేయడంతో మాజీ ఎమ్మెల్యే ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ హరిప్రియ వేడుకలను సాదాసీదాగా నిర్వహించాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ మేరకు హరిప్రియ వర్గానికి చెందిన వారు ఆమె క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేటీఆర్ పిలుపుమేరకు విద్యార్థులు ఆందోళన సంఘీభావంగా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి కార్యక్రమాన్ని ముగించారు. ఇది హరిప్రియ వర్గీయులు చేసిన కేటీఆర్ బర్త్డే వేడుకలు

**దిండిగాల వర్గీలా ఆధ్వర్యంలో...**
బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుల్లో ఒకరిగా జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్గా మాజీ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో ఆయన అనుచర వర్గం కేటీఆర్ వేడుకలను భారీ ఎత్తున నిర్వహించారు. ఆలయాల్లో పూజలు వైద్యశాలలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ, చేయడమే కాకుండా పట్టణంలోని జగదాంబ సెంటరులో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**వర్గ పోరుతో క్యాడర్లో కలకలం...**
గతంలో ఇక్కడ ఎమ్మెల్యేలు పనిచేసిన వారు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై గెలిచినప్పటికీ ఇల్లందు అభివృద్ధి లక్ష్యంగా పార్టీలు మారి 10 ఏళ్లు ఇల్లందును పరిపాలించిన ఇద్దరు ఎమ్మెల్యేలు టిఆర్ఎస్ పార్టీని పటిష్టం చేశారు. మూడో సారి జరిగిన ఎన్నికల్లో బి ఆర్ ఎస్ ఓటమి పాలైంది. అప్పటి నుంచీ ఇల్లందు నియోజకవర్గ వీఆర్ఎస్ లో వర్గ పోరు మొదలైంది. మాజీ ఎమ్మెల్యే వర్సెస్ దిండిగాల రాజేందర్ వర్గాలుగా విడిపోయింది. పైకి కలిసున్నట్టుగా కనిపిస్తున్నప్పటికీ గతంలో జరిగిన పార్టీ సంస్థాగత నియామకాల్లో ఎవరికి వారు వారి అనుచర వర్గాన్ని మండల పట్టణ బాధ్యులుగా ప్రకటించుకోవటం అది తారాస్థాయికి చేరుకోవటం జిల్లా పార్టీ యంత్రాంగం సర్ది చెప్పటం జరిగింది. ఎప్పటికి పార్టీ పిలుపునిచ్చే కార్యక్రమాలను ఎవరికి వారే నిర్వహించటం కార్యకర్తల్లో నాయకుల్లో అభిమానుల్లో ఆందోళనకు గురిచేస్తుంది. క్షేత్రస్థాయిలో పార్టీ బలంగా ఉన్నప్పటికీ వర్గ పోరు కారులో చిచ్చు పెడుతుందని ఏం చేయాలో పాలు పోక అధికార హస్తం గూటికి వెళ్లేందుకు కొందరు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. వర్గ పోరు వచ్చే ఎన్నికల్లో ఓటమికి మూల కారణం కాబోతుందని దానికంటే ముందే కారు చర్చి నుండి బయటపడి ఆపన్న హస్తం అందుకొని కాంగ్రెస్ గూటికి వెళ్తే రెండు వర్గాలతో తలనొప్పి పోతుందని నాయకులు కార్యకర్తలు భావిస్తున్నారు. జరిగితే గ్రాఫ్ తగ్గుతున్న కాంగ్రెస్ కి టిఆర్ఎస్ ఏ భరోసా ఇచ్చినట్టు అవుతుంది.

**తక్కెళ్లపల్లి రవీందర్ హెచ్చరికలు బేకాతర్....**
టిఆర్ఎస్‌లో కొనసాగుతున్న వర్గ పోరు రాష్ట్ర అధిష్టానం దృష్టికి వెళ్లటం ఈ నియోజకవర్గానికి పర్యవేక్ష ఇన్చార్జిగా బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ ఇటీవల ఇల్లందులో జరిగిన బిఆర్ఎస్ బిఎల్ఏ ల అవగాహన సదస్సులో పాల్గొని సభా వేదిక సాక్షిగా బహిరంగంగా వర్గ పోరు అంశాలపై హెచ్చరికలను జారీ చేశారు. ఇప్పటికైనా వర్గాలను వీడి మాజీ ఎమ్మెల్యే హరి ప్రియ వెంట నడవాలని బహిరంగంగా రెండవ వర్గానికి చురకలు వేశారు. వారు ఏ స్థాయి నాయకులైన ఎవరి వద్ద వారికి పలుకుబడి ఉన్న పార్టీ నిబంధనలు క్రమశిక్షణ చర్యలకు అనుగుణంగానే పని చేయాలి తప్ప పార్టీ లైన్ దాటి వర్గ పోరులు ప్రోత్సహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించినప్పటికీ వారి హెచ్చరికలను బేఖాతరు చేస్తూ కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను రెండు వర్గాలుగా చీలిపోయి ఎవరికి వారే వారి బలాన్ని నిరూపించుకునేందుకు అట్టహాసంగా కార్యక్రమాలు నిర్వహించి పార్టీకే సవాలు విసిరారు.

**కాంగ్రెస్‌కు కలిసిరానున్న బిఆర్ఎస్ వర్గపోరు...**
టిఆర్ఎస్‌లో మొదలైన కారు చిచ్చు కాంగ్రెసుకు కలిసి వచ్చేలా ఉందని బిఆర్ఎస్ కేడర్ ఆందోళన చెందుతుంటే కాంగ్రెస్ ఆనందంలో మునిగితేలుతుంది. రాబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో కారు చిచ్చు కాంగ్రెసుకు కలిసి రానుందని అంచనాలు వేసుకుంటున్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ కి దీటైన ప్రత్యర్థిగా బిఆర్ఎస్ ఉన్నప్పటికీ వీరి వర్గ పోరు వారికి కలిసి వచ్చేలా బిఆర్ఎస్ వర్గీయులే చేస్తున్నారన డానికి రెండు వర్గాలుగా చీలిపోయిన నాయకత్వం ఇందుకు నిదర్శనం. మాజీ ఎమ్మెల్యే నాయకత్వాన్ని ఉద్యమకారులు పూర్తిగా వ్యతిరేకిస్తున్న సందర్భాలే ఎక్కువగా ఉన్నాయి. ఇదే ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల తో పాటు భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ కి కలిసి వస్తుందని భావిస్తున్నారు ఇదే తరుణంలో వీరి వీరు మధ్య ఉన్న ఆదిపత్య పోరులో నలిగి పోవటం కంటే దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలన్న చందంగా కొందరు నాయకులు కార్యకర్తలు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది.





## ఆషాఢంలో ఆచారానికి అద్దం పట్టిన తోటపల్లి

- తోటపల్లిలో ఘనంగా గోరింటాకు వేడుకలు
- ఆషాఢ సంబరాల్లో మహిళల సందడి
- గోరింటాకు ఆరోగ్యానికి మేలు..
- బంక లక్ష్మి చందు తోటపల్లి గ్రామ సర్పంచ్



హుస్నాబాద్, జూలై 25(నినాదం);
హుస్నాబాద్ మండలం తోటపల్లి గ్రామంలో ఆషాఢ మాసం సందర్భంగా గోరింటా కు వేడుకలు సంప్రదాయబద్ధంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బంక లక్ష్మి చందు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, యువ తులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగ వాతావరణాన్ని సృష్టించారు. గ్రామ పరిసరాల్లోని తాజా గోరింటాకు ఆకులను సేకరించి, వాటిని సంప్రదాయ పద్ధతిలో రుబ్బి ఒకరికి ఒకరు గోరింటాకు పెట్టుకున్నారు. ఆటలు, పాటలు, జానపద గోరింటాకు గీతాల తో మహిళలు ఆనందోత్సాహాల మధ్య వేడుకలను జరుపుకున్నారు. గ్రామమంతా సాంప్ర దాయ సంస్కృతిని ప్రతిబింబించేలా సందడి నెలకొంది. ఈ సందర్భంగా సర్పంచ్ బంక లక్ష్మి చందు మాట్లాడుతూ ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం తెలుగు సంస్కృతి లో ప్రత్యేకమైన సంప్రదాయమని అన్నారు. గోరింటాకు శరీరానికి చల్లదనాన్ని అందించ డంతో పాటు చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతుందని, మహిళల ఐక్యత, ఆనందానికి ప్రతీకగా ఈ వేడుకలు నిలుస్తాయని పేర్కొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆమె పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పోలు రాజు, వార్డు సభ్యులు మానుక కుమార్, పోషవేణి కుమార్, శాతవేణి అనూష చందు, బొంగోని రేణుక రమేష్, పోగుల కవిత సత్యం, కొంగరి స్వరూప మల్లేశం, గుల్ల ఎల్లవ్వ లక్ష్మయ్య, అంగన్‌వాడీ టీచర్ గాదాసు విమల, ఆశా వర్కర్ కోతి వెంకటలక్ష్మి, సి.ఏ. వల్లపు రేణుక, వీవో అధ్యక్షురాలు దొంతర వేణి జ్యోతి, పోసవేని రాధికతో పాటు గ్రామ మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిఐఈఓ ఆకస్మిక తనిఖీ

పటాన్చెరు, జూలై 25 (నినాదం)
పటాన్చెరు ప్రభుత్వ జూనియర్ కళాశాలను సంగారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డిఐఈ ఓ) శ్రీ గోవింద్ రామ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా కళాశాలలోని మౌలిక వసతులు, తరగతి గదులను సమగ్రంగా పరిశీలించారు. అనంతరం కళాశాలకు సంబంధించిన అకడమిక్ రికార్డులు, హాజరు రిజిస్టర్లు మరియు అధ్యాపకుల టీచింగ్ డైరీలను నిశితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో రికార్డుల నిర్వహణ, పరిశుభ్రత మరియు విద్యార్థుల క్రమశిక్షణపై డిఐఈఓ సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ విద్యాసంవత్సరంలో కళాశాలలో అడ్మిషన్లు గణనీయంగా పెరగడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, కళాశాల ప్రధానాచార్యులు ఆర్.వేంకటేశ్వర రావుని, అధ్యాపక బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం అధ్యాపకులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో డి ఐ ఈ ఓ శ్రీ గోవింద్ రామ్ మాట్లాడుతూ ప్రవేశాలు పెంచడంలో చూపిన ఉత్సాహాన్నే రాబోయే వార్షిక పరీక్షల ఫలితాల్లోనూ చూపించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తూ, రాబోయే వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా వారిని మానసికంగా, అకడమిక్‌గా సిద్ధం చేయాలనిఅధ్యాపకులకు సూచించారు. విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో డిఐఈఓ విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ యొక్క ప్రాముఖ్యతను స్పష్టంగా వివరించారు. రాబోయే వార్షిక పరీక్షల పట్ల ఎలాంటి భయాందోళనలు గానీ, మానసిక ఒత్తిళ్లు గానీ లేకుండా పూర్తి ఆత్మవిశ్వాసంతో, ఏకాగ్రతతో సిద్ధమవ్వాలని మార్గదర్శనం చేశారు. అంతేకాకుండా, ఇంటర్మీడియట్ విద్య పూర్తి చేసుకున్న తర్వాత లభించే వివిధ రకాల ఉన్నత విద్యా కోర్సులు, భవిష్యత్తు కెరీర్ అవకాశాలు, పోటీ పరీక్షలను ఎదుర్కొనే విధానం మరియు వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన మెళకువలను విద్యార్థులకు సవివరంగా తెలియజేశారు. కళాశాల ప్రధాచార్యులు శ్రీ ఆర్.వేంకటేశ్వరరావు మాట్లాడుతూ తమ కళాశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధన మరియు మెరుగైన వసతుల వల్లే ప్రతి ఏటా అడ్మిషన్లు పెరుగుతున్నాయని తెలిపారు. తమ కళాశాలను సందర్శించి, రికార్డులను పరిశీలించి విద్యార్థులకు, సిబ్బందికి విలువైన సూచనలు, ప్రశంసలు అందిం చిన డిఐఈవోకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు , అధ్యాపకులు, ఇతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే మందుల సామేల్.. గతం మర్చిపోయావా

నూతనకల్,జూలై 24 (నినాదం);
కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న కోమటిరెడ్డి బ్రదర్స్ పై తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ చేసిన వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలని జిల్లా కాంగ్రెస్ నాయకుడు వల్లమళ్ల జయకర్ డిమాండ్ చేశారు. శనివారం నూతనకల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషిచేసి, పార్టీ అధికారంలో లేనప్పుడు కార్యకర్తలకు అండగా నిలుస్తూ వారిపై ఎమ్మెల్యే సామేల్ వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని,సామేల్ కు టికెట్ ఇప్పించి గెలుపు బాధ్యతను తమ భుజాలపై వేసుకొని తమతోపాటు అసెంబ్లీలో అడుగు పెట్టించిన వారిపై బురద జల్లడం కాదని హెచ్చరించారు. ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడలతో కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్న సీనియర్ నాయకులను పక్కన పెట్టి తన వెంట తిరిగే వారికి మండల అధ్యక్ష పదవులను కట్టబెట్టారని అన్నారు. ఎమ్మెల్యే తన కుమారులచే ప్రతి పనికి పర్సంటేజీ తీసుకుని పదవులను కట్టబెడుతున్నారని దుయ్య పడ్డరు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తోణుకునూరి సైదులు, వెంకటయ్య, వెంకన్న, కార్తీక్, నర్సిరెడ్డి,మల్లారెడ్డి,వెంకన్న, శ్రీధర్,సుందర్,తదితర నాయకులు ఉన్నారు.



## ఘనంగా మధు శేఖర్ ప్రసాది జన్మదిన వేడుకలు

సంగారెడ్డి బ్యూరో, జూలై 24 (నినాదం):
సమాజసేవే పరమావధిగా ముందుకు వెళ్లే తత్వం గల నాయకులు ప్రసాద్ మధు శేఖర్ అని వీరశైవ లింగాయత్ సీనియర్ నాయకులు సమాజ సేవకులు కొంక రాజేశ్వర్ అన్నారు. వీరశైవ లింగాయత్ జిల్లా మాజీ అధ్యక్షులు సమాజ సేవకులు ప్రసాది మధు శేఖర్ జన్మదిన వేడుకలను సమాజం నాయకుల ఆధ్వర్యంలో మధు శేఖర్ కు పూలమా లలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కొంక రాజేశ్వర్ మాట్లాడుతూ మధు శేఖర్ సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుంటారని, ఆయన జిల్లా అధ్యక్షులుగా ఉన్నప్పుడు సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. సమాజ భవనం గురించి ప్రభు త్వం నుండి ఒక ఎకరా స్థలాన్ని కేటాయించుకోవడం గర్వకారణమన్నారు. రాబోవు రోజుల్లో ఆయన మార్గ నిర్దేశకత్వంలో సమాజానికి సేవలు అందిస్తామని అన్నారు. మహా త్మ బసవేశ్వరుడు బసవేశ్వరుడు చూపిన మార్గంలో వీరశైవ సభ్యులందరూ ముం దుకు సాగాలని ఆయన ఆశ భవాని వ్యక్తం చేశారు. అనంతరం సీనియర్ నాయ కులు గణేష్, భరతప్ప, అశోక్ రాజ్ లు మాట్లాడుతూ మధు శేఖర్ లాంటి నాయకుడు నేటి సమా జంలో మన సమాజానికి ఎంతో అవసరం అని ఆయనకు అండదండగా ఎల్లప్పుడూ మేము ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చక్రవర్తి, శివరాజ్ , అమర్నాథ్, శోభారాణి, అరుణ తదితర సమాజ నాయకులు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ పాఠశాల కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



డోర్నకల్ /మరిపెడ జులై 25(నినాదం )
మండల కేంద్రంలో జరుగుతున్న సార్ సవరణ డిజిటలైజేషన్ కార్యక్రమం,సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ వసతి గృహం, (నరసింహాలపేట) లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల వెల్ఫేర్ కేంద్రంలో ఆకస్మికంగా పర్యటించి సార్, సవరణ డిజిటలైజేషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు, ఎనమ్రేషన్ ఫార్మ్ పంపిణీ చేసి తిరిగి బిఎల్ఓ కు రాణి వాటి వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించి డిజిటలైజేషన్ చేయా లని, ప్రతి ఇంటింటికి తిరిగి వారి వివరా లు తీసుకోవాలన్నారు, అందుకోసం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, బిఎల్వో లు, సూపర్వైజర్లు, అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసే ఆగస్టు మూడు లోపు ఫార్మ్ సమర్పించాలని ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలో నిర్వహించబడుతున్న (నరసింహుల పేట) సాంఘిక సంక్షేమ శాఖ బాలికల పాఠశాల, వసతి గృహాన్ని తనిఖీ చేసి పిల్లలతో ఆత్మీయంగా మాట్లాడారు, అనంతరం తరగతి గదులు,కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, టాయిలెట్స్, పరిసరాలను పరిశీలించి, విద్యార్థులతో స్వయంగా మాట్లాడారు అందుతున్న విద్యా సౌకర్యాలు, డైట్ మెనో గురించి ఆరా తీశారు,ప్రభుత్వం కల్పిస్తున్న ఖచ్చితమైన డైట్ మెనో ను అమలు చేయాలని, ప్రతి సబ్జెక్టు పై అవగాహన పట్టు వచ్చే విధంగా విద్య బోధనలు అందించాలని, ఇంగ్లీష్ నాలెడ్జ్ కూడా విద్యార్థులకు అందించాలని, ఉపాధ్యాయుల హాజరు శాతం కచ్చితంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు ఎడ్యుకేషన్, హెల్త్, సానిటేషన్, న్యూట్రిషన్, లపై అవగాహన ఉండేవిధంగా చూడాలని తెలిపారు, పిల్లలకు, భోజనం సిద్ధం చేసే సిబ్బందికి షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని,బాలికల ఆరోగ్య మానసిక స్థితిగతులను నిత్యం గమనిస్తూ ఉండాలని, ఉపాధ్యాయులను ఆదేశించారు. ఏలాంటి సమస్యలు ఉన్న తక్షణమే తమ నోటీసు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో వారి వెంట మున్సిపల్ చైర్ పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాలం సునీత రవీందర్ రెడ్డి, ఎంఈఓ అనితా దేవి,మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి,ఎమ్మార్వో కృష్ణవేణి, ప్రిన్సిపాల్, టీచర్లు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ వాణి హై స్కూల్‌లో ముందస్తు

## కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు



అమరచింత, జూలై 25, (నినాదం):
సాయుధ దళాల పట్ల గౌరవాన్ని, అమర జవాన్ల త్యాగాలను స్మరిస్తూ, వీర జవాన్లకు నివాళులు అర్పిస్తూ ఆత్మకూర్ శ్రీవాణి హై స్కూల్ విద్యార్థులు శనివారం ర్యాలీ, పరేడ్ ను నిర్వహిం చారు. వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని శ్రీ వాణి హై స్కూల్ లో 26 జులై కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా విద్యార్థుల లో దేశభక్తిని భారత సాయుధ దళాల పట్ల గౌర వాన్ని. పెంపొందించడానికి ఘనంగా కార్గిల్ అమరవీరులకు నివాళు లు అర్పిస్తూ, హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో శ్రీ వాణి హై స్కూల్ విద్యార్థులు ఆత్మకూర్ పట్టణంలో ర్యాలీ చేయడం మరియు పరేడ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్స్‌పాల్ లత,గంగాధర్, అంజనీ హెచ్ జి ఎస్ స్టేట్ సెక్రటరీ సంజీత్ నాయుడు ఆదేశానుసరం ఇట్టి కార్యక్రమంలో క్యాంప్ ఆఫీసర్స్ హరీ కృష్ణ,స్కౌట్స్ మాస్టర్ రాఘవేంద్ర విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠ శాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ దేశ భద్రతలో మన భారత సైనికుల పోరాటం ఎంతో గొప్పదని, కావున రేపు ఆదివారం కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా మనదేశ సైనిక కార్గిల్ యుద్ధ వీరులు,అమరవీరులను స్మరిస్తూ, కీర్తిస్తూ వారి త్యాగాలను స్మరించుకుంటూ ఈరోజు పాఠశాల విద్యార్థులు ర్యాలీ పరేడ్ హెచ్ ఎస్ జి విద్యారులు నిర్వహించడం పాఠశాల విద్యార్థులకు ఉపన్యాసాలు నిర్వహించడం జరిగింది అని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1999 మే 3న కార్గిల్ జిల్లాలో నియంత్రిణ రేఖ వెంబడి భారత, పాకిస్తాన్ మధ్య కార్గిల్ యుద్ధం ప్రారంభమైంద న్నారు. భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్'ను ప్రారంభించి ,కీలకమైన యుద్ధాలలో నిమగ్న మైంది. మన సైనికులు 16,000 అడుగులకు పైగా ఎత్తులో ఉన్న తీవ్రమైన వాతావరణ పరిస్థితులను, ప్రమాదకరమైన భూభాగాలను ఎదుర్కొన్నారు, దాదాపు 60 రోజులపాటూ జరిగిన యుద్ధంలో ఇరుదేశాల సైనికులు చాలామంది చనిపోయారు. 527 మంది భారత సైనికులు అమరులయ్యారు.

## ఎన్ఆర్ఈజీఎస్ రోడ్డును అంజయ్య ధ్వంసం చేశాడు

- మాజీ సర్పంచ్ రవి
- రోడ్డు ధ్వంసంతో రైతులకు ఇబ్బందులు ప్రభుత్వానికి నష్టం
- విచారణ చేపట్టి చర్యలు విచారణ చేపట్టి చర్యలు తీసుకోండి



ఇల్లందు,జూలై 25,(నినాదం ):
మండలంలోని సిపిఎస్పీ బస్తి పంచాయతీ పరిధిలో ఉన్న సింగరేణి ఫ్లైఓవర్ బ్రిడ్జి అవతల వైపు రైతులు వెళ్లే మట్టి రహదారి మార్గాన్ని ఇదే ప్రాంతానికి చెందిన అంజయ్య అనే వ్యక్తి మరికొందరు ప్రజా మాజీ ప్రజాప్రతినిధుల అండదండలతో జెసిబి తో రోడ్డు మార్గాన్ని ధ్వంసం చేశారని మాజీ సర్పంచ్ రవి నాయక్ ఆరోపించారు. గత 30 సంవత్సరాలుగా ఆదివాసీలు గిరిజనులు ఉపయోగిస్తున్న వట్టి వ్యవసాయ రహదారిని సీఎస్పీ బస్తీ గ్రామపంచాయతీ రాజీవ్ నగర్ గ్రామానికి చెందిన అంజయ్య ధ్వంసం చేయటంతో రాకపోకలు ఇబ్బందిగా మారి రైతులకి రహదారి లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో పూర్తిస్థాయి రహదారి లేకపోవడంతో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ఈ రహదారికి గ్రావెల్ తోలడం కూడా జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రస్తుత గ్రామపంచాయతీ ప్రజా ప్రతినిధి,మాజీ మండల పరిషత్ ప్రజా ప్రతినిధి అండదండలతో గ్రామపంచాయతీలో మట్టి దందాలు చేస్తూ ప్రజలను రైతులను ఇబ్బందికి గురి చేయడం జరుగుతుంది ఏమన్న అడుగుతే మేము పాలన ప్రజా ప్రతినిధుల అనుచరులం మమ్మల్ని ఎవరు ఏం చేయలేరని ప్రజలను బెదిరిస్తున్నారు అన్నారు.

**ఎన్ఆర్ఈజీఎస్‌చే విచారణ చేయించాలి...**

ఎన్ఆర్ఈజీఎస్ కింద నిర్మించిన ఈ రహదారి తనదేనంటూ చెప్పుకుంటున్నా అంజయ్య రోడ్డుని జాన్సన్ చేశాడని దీనిపై ఎన్ఆర్ఈజీఎస్ ఎంపీడీవో అధికారులు విచారణ చేయించి వాస్తవస్థలను బయటికి తేల్చాలన్నారు. ప్రభుత్వం లక్షల రూపాయలు పెట్టి వెచ్చించి రోడ్డు నిర్మాణ పలు చేపడితే దీన్ని ధ్వంసం చేయడం ఏంటని ఒకవేళ ఈ రోడ్డు స్థలం తనదైతే ఎందుకు రోడ్డు వేసే సమయంలో అడ్డుకోలేదని ప్రశ్నిస్తున్నారు. తక్షణమే ఈ రోడ్డు ధ్వంసం అంశంపై ఎన్ఆర్ఈజీఎస్ ఎంపీడీవో అధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### హుస్నాబాద్‌లో అదనపు ఖాజీ నియామకం

## రద్దు చేయాలని మసీదు కమిటీ డిమాండ్



హుస్నాబాద్, జూలై 25( నినాదం);
హుస్నాబాద్ టౌన్ ఆలంఘీర్ మసీదు కమిటీ అధ్యక్షుడు వహాబ్ అన్వర్ శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, సిద్దిపేట జిల్లాలో అదనపు ఖాజీ నియామక ప్రక్రియపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సిద్దిపేట డివిజన్ ఆర్డీఓ సదానందం విచారణ నివేదిక ఆధారంగా జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి మైనారిటీ సంక్షేమ శాఖకు ఏకపక్ష నివేదిక పంపారని, సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) ద్వారా పొందిన వివరాల ప్రకారం ఆ నివేదికలో అనేక లోపాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. అదనపు ఖాజీగా నియమితుడైన వ్యక్తి సమర్పించిన విద్యార్హతల ధ్రువపత్రాలపై కూడా అనుమానాలు ఉన్నాయని, 2008లో డిగ్రీ, 2009లో ఎస్ఎస్‌సీ, 2010లో పీజీ సర్టిఫికెట్లు సమర్పించడం విద్యా క్రమంపై సందేహాలకు తావిస్తోందని పేర్కొన్నారు. అలాగే, సంబంధిత వ్యక్తిపై క్రిమినల్ కేసులు, హైకోర్టులో కేసులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ప్రభుత్వం అదనపు ఖాజీగా రూహుల్ అమీన్‌ను హుస్నాబాద్ టౌన్ హుస్నాబాద్ మండలం అక్కన్నపేట మండలం మరియు కోహెడ మండలం నియమించిందని విమర్శించారు. ఇతను ఇంతకుముందు 420 కేసులో జైలుకు 7 రోజులపాటు పోయి వచ్చాడు ఇలాంటి క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న వ్యక్తిని నాయబ్ ఖాజీగా ఎలా నియమిస్తారు? ఈ నియామకంపై వక్ఫ్ బోర్డుకు ఫిర్యాదు అందిందని, అనంతరం హైదరాబాద్ వక్ఫ్ బోర్డు సంబంధిత వ్యక్తికి అధికారిక పుస్తకాలు (బుక్‌లెట్లు) జారీ చేయవచ్చా లేదా అనే అంశంపై తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ శాఖను వివరణ కోరిందని తెలిపారు. ప్రభుత్వం నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులను గౌరవప్రదమైన ఖాజీ పదవికి నియమించే ప్రయత్నం చేస్తోందని ఆరోపిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రి ముస్లింలలో గందరగోళం సృష్టిస్తున్నారా అని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ సమర్పించిన విచారణ నివేదికలో పారదర్శకత పాటించాలని, అదనపు ఖాజీ నియామకాన్ని వెంటనే రద్దు చేయాలని వహాబ్ అన్వర్ డిమాండ్ చేశారు. మరియు మూడు సంవత్సరాల క్రితం నాయబ్ ఖాజీగా నియమించబడ్డ మొహమ్మద్ అబ్దుల్ మన్నాను గారు ప్రస్తుతం కూడా నాయబ్ ఖాజీగా కొనసాగుతున్నారు ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మవద్దు ఈ ప్రస్తుతం దొంగ దారిలో పదవి తెచ్చుకున్న వారి పదవి కోర్టు పరిగణలో ఉండడం వలన ఎప్పుడైనా కొట్టివేయవచ్చు వారి పదవులు ఊడిపోవచ్చు వారి నియామకం రద్దు చేయబడుతుంది ఇట్టి విషయాన్ని సమస్త ముస్లిం సోదరులు గ్రహించగలరని విలేకరుల సమావేశంలో ఆలంగి మస్జిద్ కమిటీ అధ్యక్షులు వాహబ్ అన్వర్ ,ఎండి నైముద్దీన్ ,ఎండి అబ్బు , ఎండి ముజాహిద్ ,అబ్దుల్ బారి, అబ్దుల్ కరీం పలువురు ముస్లింలు పాల్గొన్నారు.

## ఈ నెల 27న ప్రజావాణి రద్దు

### జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్ధిపేట బ్యూరో, జూలై 25 (నినాదం)
ఈనెల 27న ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ హైమావతి శనివారం రోజున ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27 న జనాభా లెక్కలు , భూముల రీసర్వేకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలు ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి ప్రజావాణి కార్యక్రమం కోసం 27 నాడు ఐడిఓసి కి రాకూడదని అన్నారు. ఆ తర్వాత సోమవారం నుండి యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు.



## కొండగట్టు లో ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ పూజలు

మల్యాల, జూలై 25(నినాదం):
జగిత్యాల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టులో శనివారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అధికారులు సంప్రదాయ ప్రకారం స్వాగతం పలికి పండితులు ఆశీర్వచనం అందించారు స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు శేష వస్త్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈవో అంజన రెడ్డి, అదనపు కలెక్టర్ బిఎస్ లతా, తాసిల్దార్ శ్రీనివాస్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, ఎస్సై సందీప్, ఆర్ ఐ తిరుపతి, ఏఈఓ హరిహర నాథ్, పర్యవేక్షణ సునీల్, స్థానచార్యులు కపిందర్ అర్చకులు చిరంజీవి తదితరులు ఉన్నారు.



## అమీన్పూర్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్..

పటాన్చెరు, జూలై 25 (నినాదం)
కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న ఎస్ఐఆర్ ( ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ) లో అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలు సమర్పించి పటాన్చెరు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ కాలనీలో చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను శనివారం ఉదయం ఆయన స్వయంగా పరిశీలిం చారు. అధికారులను అడిగి వివరాలను తెలుసుకు న్నారు. సాఫ్ట్ వేర్, ఫార్మా ఉద్యోగులు అధికంగా నివసించే గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్మెంట్లు, కాలనీలలోఎస్ఐఆర్ ప్రక్రియపై మరింత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జూలై 25 వ తేదీ వరకు 59 శాతం మాత్రమే నమోదు కావడం జరిగిందని.. మరో 20 శాతం వరకు పెంచేందుకు కృషి చేయాలని కోరారు. ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఓటు హక్కు అత్యంత కీలకమని.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కలిగి ఉండడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పై అవగాహన కల్పించడంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు, ప్రచార వాహనాలు, సోషల్ మీడియా ద్వారా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు మహాదేవ రెడ్డి, కృష్ణ, ప్రమోద్ రెడ్డి, చంద్రశేఖర్, దాసు, జగదీష్, అధికారులు మనోహర్, నరసింహ, అమరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు పక్షపాత ధోరణి మానుకోవాలి.. బి జె వైయం



నారాయణపేట ప్రతినిధి, జులై 25, (నినాదం):
విద్యారంగా సమస్యలపై బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు జాజాపూర్ మణిశంకర్ మాట్లాడుతూ ఇటీవల ఏబీవీపీ ఆధ్వర్యంలో పట్టణంలోని వీరసావర్కర్ చౌరస్తా లో విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అట్టి కార్యక్రమాన్ని పోలీస్ శాఖ అడ్డుకొని వారిపై కేసు నమోదు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రెండు రోజుల ముందే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేసినప్పుడు ఏమైందని ప్రశ్నించారు. అక్కడే ఉన్న పోలిసులు ప్రేక్షక పాత్ర పోషించారని, కనీసం ఆపే ప్రయత్నం కూడా చేయలేదు ఎందుకని ఎద్దేవ చేశారు. వారిపై ఎలాంటి చర్యలు చేపట్టలేదెందుకని ప్రశ్నించారు. దీన్ని బట్టి పోలీస్ శాఖ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తుందని, ప్రజలు దీన్ని గమనిస్తున్నారని ఇప్పటికైనా ఇట్టి విషయమై పునరాలోచించి ఏబీవీపీ విద్యార్థులపై నమోదు చేసిన కేసును రద్దు చేసుకోవాలి, లేదా యూత్ కాంగ్రెస్ వారిపై కూడా సుమోటో కేసునైన నమోదు చేయాలని కోరుతున్నామని అన్నారు. దేశ ప్రధానిపై ఇలాంటి చిన్న చూపు ధోరణి సరికాదని హెచ్చరించారు.

ఆదివారం । తెలంగాణ
26 జూలై 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## పంచాయతీ, నుండి పార్లమెంటు స్థాయి వరకు

# జనసేనను బలోపేతమే లక్ష్యం

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తళ్ళూరి, ఆర్ కే సాగర్, జనసేన జాయినింగ్ కమిటీ సభ్యులు చిరాజ్ ప్రజిత్ గౌడ్, తనూజారెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్లలో జనసేన ఆత్మీయ సభ**



**చేవెళ్ళ జులై 25( నినాదం):**
గ్రామస్థాయి నుంచి, పార్లమెంట్ స్థాయి వరకు జనసేన ను బలో పేత చేయడమే లక్ష్యమని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తళ్లూరి, ఆర్కే సాగర్, స్టార్ కంపెనీయర్ తనిష్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శనివారం చేవెళ్ల పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశంను జనసేన జాయింట్ కమిటీ సభ్యులు సిరాగ్ ప్రజీద్ గౌడ్, తనుజ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామ్ తాళ్లూరి, ఆర్కె సాగర్, తనీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి పార్లమెంట్ స్థాయి వరకు జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యమని అన్నారు.. రాబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలలో జనసేనా పార్టీ పోటీకి సిద్ధంగా ఉందని అన్నారు. గ్రామస్థాయి నుంచి జనసేన పార్టీని బలోపేతం చేస్తామని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి అన్నారు. తెలంగాణ ప్రజలు ఆకాంక్షమేరకు నవ తెలంగాణ సాధించే వరకు తమ పోరాటం ఆగదన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో జనసేన ఏర్పాటైందని, పార్టీ సిద్ధాంతాలను ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో 6 వేల వరకు పార్టీ సభ్యత్వాల నమోదైందని, పార్టీ భావజాలం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన అజెండా అని వెల్లడించారు.తెలంగాణ యువత పెద్ద ఎత్తున రాజకీయాల్లోకి రావాలని, యువతే రాజకీయ వ్యవస్థలో మార్పుకు నాంది పలకాలని పిలుపునిచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా కుటుంబ వారసత్వ రాజకీయాల వల్ల ప్రజలకు ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్నవారే రాజకీయాల్లోకి రావాలని, ప్రజలు కోరుకున్న మార్పు వచ్చేవరకు తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని అన్నారు..పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణపై ప్రత్యేక ప్రేమ, అభిమానం ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఆయన గతంలోనే ప్రశ్నించారని, ప్రజల తరఫున నిరంతరం గొంతెత్తుతున్న నాయకుడిగా ఆయన నిలిచారని కొనియాడారు. రాబోయే రోజుల్లో గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ చేపడతామని, ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటామని తెలిపారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే కార్యకర్తలకు తగిన ప్రాధాన్యతతో పాటు గుర్తింపు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ తెలంగాణ అభివృద్ధి కోసం జనసేన పార్టీ తన ఉద్యమాన్ని మరింత విస్తృతంగా కొనసాగిస్తుందన్నారు. అనంతరం యువకులు జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రచార కార్యదర్శి ఆర్. కే సాగర్, స్టార్ క్యాంపెయినర్ తనీష్ అల్లాడి, రాష్ట్ర నాయకులు మచ్చా సుధా కర్, ముమ్మారెడ్డి, ప్రేమ్ కుమార్, మేకల సతీష్ రెడ్డి, మీసాల శ్రీనివాసరావు, గడల శ్రీనివాసరావు, రామకృష్ణ మిరియాల, శిరీష పొన్నూరు, దామోదర్ రెడ్డి, సురేష్ రెడ్డి, గుడిబండ రవి, జాగీర్దర్ (కర్ణాటక), ప్రేమ్ గాంధీ, చేవెళ్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు..



## శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన సీజ్ చేసిన పుస్తకాలు స్వాధీనం





**లక్ష్మీదేవిపల్లి, జూలై 25 (నినాదం):**
గత వారం విద్యాశాఖ అధికారులు తనిఖీల సందర్భంగా సీజ్ చేసిన శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలను శనివారం అధికారికంగా స్వాధీనం చేసుకున్నారు. అనుమతులు లేకుండా పెద్ద మొత్తంలో నిల్వ ఉంచిన పుస్తకాలను గుర్తించిన అధికారులు గత వారం సంబంధిత భవనాన్ని సీజ్ చేసిన విషయం తెలిసిందే. శనివారం సీజ్ చేసిన ఇంటిని అధికారుల సమక్షంలో తెరిచి, అందులో ఉన్న పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పంచనామా నిర్వహించి, పుస్తకాలన్నింటినీ అధికారికంగా స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న పుస్తకాలను సంబంధిత శాఖ అధికారుల సంరక్షణలో భద్రపరిచినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై విద్యాశాఖ అధికారులు తదుపరి విచారణ కొనసాగిస్తున్నట్లు తెలిసింది.

## సర్పంచ్ మృతి పై విచారణ జరపాలి



**భద్రాచలం ఎంఐఎం ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలి**

**పివైఎల్ జిల్లా కార్యదర్శి కోర్సా రామకృష్ణ**

**ములకలపల్లి, జూలై 25 (నినాదం)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పి వై ఎల్ జిల్లా కార్యదర్శి కోర్స రామ కృష్ణ మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలోని ఎంఐఎం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ దంతెలబోరు గ్రామ సర్పంచ్ సోడే వెంకట రమణ మృతి చెందడం బాధాకరమని ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కోర్సా రామకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.సోడే వెంకటరమణ మృతి ఘటనపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.భద్రాచలంలోని కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవల నాణ్యతపై ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నా యని అన్నారు. ఎంఐఎం ఆసుపత్రిలో జరిగిన తాజా ఘటనపై వైద్యశాఖ అధికారులు వెంటనే విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.రోగులకు సరైన వైద్యం అందుతోందా లేదా అనే అంశంపై సమగ్ర దర్యాప్తు జరగాలని,నిర్లక్ష్యం ఉన్నట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అడిషనల్ డీఎంహెచ్‌వో, డీఎంహెచ్‌వోతో పాటు జిల్లా కలెక్టర్,స్థానిక ఎమ్మెల్యే,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కూడా ఈ ఘటనపై వెంటనే స్పందించి మృతి చెందిన కుటుంబానికి తగిన సహాయం అందించి,న్యాయం చేయాలని,ప్రజలకు భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించేలా సంబంధిత ఆసుపత్రిపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది.

## బేస్‌మెంట్ దశలో నిలిచిన ఇళ్లకు ఇందిరమ్మ పథకంలో ఇల్లు మంజూరు

- బేస్‌మెంట్ దశలో నిలిచిన ఇళ్లకు ఇందిరమ్మ పథకంలో ఇల్లు మంజూరు
- లబ్ధిదారులకు మార్గదర్శకాలు వివరించిన ఎంపీడీఓ బి.వెంకటేష్

**పెబ్బేరు జూలై 25 (నినాదం):**
పెబ్బేరు మండలం, గుమ్మడం: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా గతంలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా బేస్‌మెంట్ దశలోనే నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలను పునఃప్రారంభించేందుకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు శనివారం ఎంపీడీఓ బి. వెంకటేష్ ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ, లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ మధ్యలో నిలిపివేయకుండా ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయాలని సూచిం చారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలోనే ఇళ్ల నిర్మాణం చేపట్టాలని తెలి పారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యత ప్రమాణాలతో ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుట్ట నాగేష్, గ్రామ కార్యదర్శి నాగరాజు, హౌసింగ్ ఏఈ రాజు రెడ్డి, గ్రామ అధ్యక్షుడు జల్లి సుధాకర్, నిరంజన్ రెడ్డి, రాఘవేంద్ర చారి, హరీకుమార్ రెడ్డి, చిన్న రాముడు, కె.రాజు, దశరథ్, మల్లికార్జున్, వెంకటేశ్వర్లు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు

# తక్షణమే విడుదల చేయాలి

- మోదీ కేబినెట్‌కు పట్టిన గతే రేవంత్ ప్రభుత్వానికీ పడుతుంది: బీఆర్ఎస్ నేతల హెచ్చరిక
- కొత్తగూడెంలో ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో 'విద్యా రంగా పరిరక్షణ' రౌండ్ టేబుల్ సమావేశం




**కొత్తగూడెం, జూలై 25 (నినాదం):**
రాష్ట్రంలో పేరుకుపోయిన రూ. 11,300 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని, లేనిపక్షంలో హైదరాబాద్ ధర్నా చౌక్ కేంద్రంగా జంతర్ మంతర్ తరహా భారీ ఉద్యమాన్ని చేపడతామని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కొత్తగూడెంలోని విద్యానగర్ కమ్మవారి కళ్యాణ మంటపంలో విద్యా వ్యవస్థ పరిరక్షణపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉమ్మడి ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, విద్యార్థి సంఘాలు, కుల, ప్రజా సంఘాల నాయకులు, ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు, మేధావులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సమావేశంలో బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ, పార్లమెంటరీ పార్టీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత నుంచి ఎదిరింపులు రావడంతోనే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చిందని, ఇది యువత సాధించిన నైతిక విజయమని పేర్కొన్నారు. తెలంగాణలో కూడా విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని, బకాయిలు చెల్లించకపోతే ధర్మేంద్ర ప్రధాన్ కి పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుందని స్పష్టం చేశారు. వెంటనే హెచ్ఆర్డి జీవోలు 7, 8, 9లను రద్దు చేసి, పెండింగ్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమ నిర్వాహకులు ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. మూసీ ప్రక్షాళనకు, ఫ్యూచర్ సిటీకి, ప్రకటనలకు, విదేశీ పర్యటనలకు వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్న ప్రభుత్వం, పేద విద్యార్థుల చదువుల కోసం నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్య ప్రాధాన్య అంశం కాదని విమర్శించారు. సీపీఐ రాష్ట్ర నాయకులు సలిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యారంగ కార్పొరేటీకరణ వల్ల బడుగు, బలహీన వర్గాలు రీయింబర్స్మెంట్‌పైనే ఆధారపడ్డాయని, ఏకకాలంలో బకాయిలన్నీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో ఈ రౌండ్ టేబుల్ సమావేశాల స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని నిర్మించి ప్రభుత్వం మెడలు వంచుతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు దిండిగల రాజేందర్, సీతామహాలక్ష్మి, వగ్గెల పూజ, సీపీఐ (మాస్ లైన్) గోపాల్ రావు, ప్రైవేట్ కళాశాలల యాజమాన్య ప్రతినిధులు మండల సుబ్బారావు, అబ్రహంలతో పాటుప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్, స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్, డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా బహుజన, గిరిజన సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శివరాత్రి యాదగిరి జన్మదిన వేడుకలు




**కుత్బుల్లాపూర్, జూలై 25 (నినాదం)**
భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్సెల్ కో కన్వీనర్ రావుల శేషగిరి తెలంగాణ రాష్ట్ర ప్రెస్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు ఆత్మీయులు అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ సెల్ రాష్ట్ర సహ-కన్వీనర్, మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి, ఒబీసీ సెల్ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు శ్రీ శేఖర్ యాదవ్, శ్రీ రాములు, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి హరి ప్రసాద్, శ్రీ రావుల పృథ్వి, శ్రీనాథ్, పలువురు బీజేపీ నాయకులు కలిసి శివరాత్రి యాదగిరిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రావుల శేషగిరి ఇతర బిజెపి శ్రేణులంతా మాట్లాడుతూ శివరాత్రి యాదగిరికి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, మరెన్నో విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు.



## గండుగులపల్లిలో కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ..

**దమ్మపేట, జూలై 25(నినాదం):**
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీకేజీ ఘటనపై సాగుతున్న న్యాయపోరాటానికి మద్దతుగా అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో శనివారం రాత్రి నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధుల్లో కొవ్వొత్తులు చేతబట్టి విద్యా వ్యవస్థను రక్షించాలని, నీట్ బాధితులకు తక్షణమే న్యాయం చేయాలంటూ నాయకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

**విద్యార్థుల కలలను ధ్వంసం చేయడం అత్యంత బాధాకరం.. తోట దేవి ప్రసన్న**

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యార్థుల జీవితాలతో నిర్లక్ష్యంగా వ్యవహరించడం అత్యంత బాధాకరం. సంవత్సరాల తరబడి పగలు, రాత్రి కష్టపడి చదివే విద్యార్థుల కలలను పేపర్ లీక్‌ల రూపంలో ధ్వంసం చేయడం సమాజానికి మేలు చేసే చర్య కాదు. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు విద్యార్థులకు పూర్తి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే జారె**

స్థానిక ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ.. "రాత్రింబవళ్లు కష్టపడి చదివే లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడటం దుర్మార్గమని, నీట్ పరీక్షల్లో పారదర్శకతను కాపాడటంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. పేపర్ లీక్‌లకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ విద్యార్థులకు అండగా ఉండి పోరాడుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, యువత, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ముగిసిన మొదటి విడత టీచర్ల ట్రైనింగ్

**జిల్లా రిసోర్స్ పర్సన్ ఇటిక్యాల సురేష్ కుమార్**

**పాలేరు జులై 25( నినాదం)**
నేలకొండపల్లి మండల కేంద్రంలో మూడు రోజుల పాటు ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. మూడో రోజు జిల్లా రిసోర్స్ పర్సన్ ఇటిక్యాల సురేష్ కుమార్ గణితం రేమిడిమేషన్ తరగతులు బోధించారు. గణితంలో మరింత పట్టు సాధించేలా వివిధ అంశాల పై ఉపాధ్యాయులకు తరగతులు బోధించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. ఎస్ఎల్యం, టిఎల్యం, ఐఎల్యం ల వలన జరిగే ఉపయోగాలను వివరించారు. పాఠశాలలో ప్రతీ రోజు ఒక గంట రిమీడియేషన్ కార్యక్రమం ను తప్పకుండా నిర్వహించాలని సూచించారు. మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ప్రతీ తరగతి లో ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలను ఖచ్చితంగా అమలు చేసి పాఠశాలల బలోపేతం లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, ఆర్పీ లు మాదవ్, స్వామి, శ్రీనివాస్, కాంప్లెక్స్ హెచ్ఎం. రమేష్, ఉపాధ్యాయులు టి. వెంగళరావు, తొర్తి సురేష్, రామరావు, తొర్తి గురవయ్య, మారగాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టుల రైల్వే రాయితీ

# పాస్‌లను వెంటనే పునరుద్ధరించాలి

- ఎంపీ వద్దిరాజు రవిచంద్రకి 'టియూడబ్ల్యూజే టిజెఏఫ్ (హెచ్-143)' భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూనియన్ విజ్ఞప్తి



**కొత్తగూడెం, జూలై 25 (నినాదం):**
దేశంలో రాత్రింబవళ్లు కష్టపడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి, వార్తలను ప్రజలకు చేరవేసే వర్కింగ్ జర్నలిస్టులకు గతంలో అమలులో ఉన్న రైల్వే ప్రయాణ రాయితీ (కన్సెషన్) పాస్‌లను వెంటనే పునరుద్ధరించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిజెఏఫ్) హెచ్-143) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ?ఈ మేరకు పార్లమెంటరీ ఫ్లోర్ లీడర్‌గా, రాజ్యసభ సభ్యులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ వద్దిరాజు రవిచంద్రకి, టియూడబ్ల్యూజే టిజెఏఫ్ హెచ్-143 జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. అంతకుముందు, బిఆర్ఎస్ పార్లమెంటరీ ఫ్లోర్ లీడర్‌గా ఎన్నికైన సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్రని కలిసి యూనియన్ నాయకులు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ మాట్లాడుతూ.. గతంలో వర్కింగ్ జర్నలిస్టులకు భారత రైల్వే శాఖ ప్రయాణాల్లో కన్సెషన్ సదుపాయాన్ని అందించేదని, అయితే కోవిడ్-19 మహమ్మారి సమయంలో భద్రతా కారణాల వల్ల ఈ రాయితీని తాత్కాలికంగా నిలిపివేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం కోవిడ్ పరిస్థితులు ముగిసి, అన్ని రంగాల ప్రయాణికులకు సేవలు సాధారణ స్థితికి వచ్చినప్పటికీ జర్నలిస్టుల రైల్వే రాయితీని మాత్రం పునరుద్ధరించకపోవడం విచారకరమన్నారు. వృత్తిపరమైన బాధ్యతల నిర్వహణ కోసం నిరంతరం ప్రయాణాలు చేసే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, రాబోయే పార్లమెంట్ సమావేశాలలో లేదా కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి జర్నలిస్టుల రైల్వే పాస్‌లు పునరుద్ధరించేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి షఫీ, టెంజూ జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి,కాగితపు వెంకటేశ్వర్లు, చావా పాపారావు, కృష్ణంరాజు, ప్రభాకర్ రెడ్డి, కృష్ణ, ప్రవీణ్, దుర్గా, నినాదం బ్యూరో శామ్, తదితర నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌తో కలిసి కాంగ్రెస్ బలోపేతానికి కృషి

**రాజేంద్రనగర్, జులై 25( నినాదం):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డిసిసి అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి సమక్షంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌తో కలిసి తామంతా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని స్థానిక కాంగ్రెస్ నాయకులు శనివారం తెలిపారు. పార్టీలో చేరినప్పటి నుండి అధిష్ఠానం పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మణికొండ మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, డివిజన్ అధ్యక్షులు బుద్దోలు శ్రీరాములు మాట్లాడుతూ"ఎమ్మెల్యేతో కలిసి పార్టీలో దాదాపు రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్నామని, ఇక పార్టీలో 'కొత్త-పాత' అనే తేడాలకు తావులేదు" అని స్పష్టం చేశారు. కొత్త, పాత నాయకులమంతా కలిసికట్టుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని ఉద్ఘాటించారు. నియోజకవర్గ పరిధిలోని మొత్తం 18 డివిజన్లలో, ఎమ్మెల్యేతో కలిసి వచ్చిన నాయకులకు 3 డివిజన్లు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, బాల్ రెడ్డి, లక్ష్మి శ్రీ,ఏర్పుల కుమార్, మాజీ కౌన్సిలర్ శైలజ, మహిళా కార్యకర్త శివగంగ తదితరులు పాల్గొన్నారు.